ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 11 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 80 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ


CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మైనర్ బాలికపై అత్యాచారం కేసు

మరో ఏడుగురు దుర్మార్గుల అరెస్ట్



# విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద బీమా పథకం




### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్ : రాష్ట్ర, దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న 50,868 మంది విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ( కోసం బ్యాంకర్లతో ( ఒప్పందం చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా బ్యాంకర్లతో ఒప్పందం అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల కోసం పనిచేసే సంస్థల్లో విద్యుత్ సంస్థ ప్రధానమైనది ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది కుటుంబాల గురించి వారి యోగ క్షేమాల గురించి ఆలోచించి తీసుకున్న ఈ ప్రమాద బీమా పథకం వ్యక్తిగతంగా తనకు బాగా తృప్తిని ఇచ్చిందని తెలిపారు.

విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులు రాత్రి, పగలు అని తేడా లేకుండా శ్రమిస్తారు, ప్రకృతి వైపరీత్యాలకు ప్రాణాలు అడ్డంపెట్టి విధుల్లో నిమగ్నమవుతారు అందుకే వారి కుటుంబాల యోగక్షేమాల కోసం ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకువచ్చాం అన్నారు. విద్యుత్ శాఖరాష్ట్ర జిడిపి పెరుగుదలకు ఇందనంగా ఉపయోగపడే ప్రధాన శాఖ అని తెలిపారు. లైన్ మెన్ మొదలు సీఎండీ స్థాయి వరకు పనిచేసే ఉద్యోగులందరికీ కుటుంబాలు ఉంటాయి హోదాలు వేరైనా కుటుంబం విషయానికి వచ్చేసరికి ఒకే రకమైన బంధం అనుబంధం, బాధ్యత ఉంటుందని తెలిపారు. ఇంటి పెద్ద కు ఊహించని ప్రమాదం ఏదైనా ఎదురైతే ఆ కుటుంబం తలకిందులవుతుంది గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయి, ఆ పరిస్థితులు ఏర్పడ వద్దని మనసా, వాచా కోరుకుంటున్నా అనుకోకుండా అలా జరిగితే ఆ కుటుంబాలు తలకిందులయ్యే పరిస్థితులు రాకుండా ఉండడానికే ఈ ప్రమాద బీమా పథకానికి శ్రీకారం చుట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు.

విద్యుత్తు సిబ్బందిలో నమ్మకం, ధైర్యాన్ని ఇవ్వడం కోసం ఎలాంటి కాంట్రిబ్యూషన్ లేకుండా ఈ పథకాన్ని తీసుకువచ్చాం దీనిద్వారా ఉద్యోగుల్లో మనోధైర్యం పెరుగుతుంది ప్రభుత్వం పైన నమ్మకం కలుగుతుంది ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం మా బాధ్యతగా భావిస్తున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు.

# నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు

చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు

భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్



గజ్వేల్,జూన్10:
కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి

# సజావుగా మొహర్రం ఊరేగింపు

మొహర్రం ఏర్పాట్లపై సమీక్షలో మంత్రి పొన్నం



హైదరాబాద్,జూన్10
జూలై మొదటి వారంలో జరగనున్న మొహర్రం ఉరేగింపు కార్యక్రమాలకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు- చేస్తుందని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు . మొహర్రం ఏర్పాట్లపై మంగళవారం డా.బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తో కలిసి వివిధ శాఖల అధికారులు, షియా మత పెద్దలతో మంత్రి పొన్నం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మొహర్రం కార్యక్రమాలు నిర్వహించే ఆశుర్ ఖానాల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు- చేయాలన్నారు. ఆశుర్ ఖానాల పరిసర ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్, రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, అన్ని చోట్ల హైమాస్ట్ లైట్లను ఏర్పాట్లు- చేయాలని మంత్రి సంబందిత అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు మొహర్రం రోజు ఏనుగు ఊరేగింపు ఏర్పాట్లు- చేయాలని అధికారులను సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు- చేయాలని, వాటర్ బోర్డ్ అధికారులు త్రాగు నీరు అందించాలని, జిహెచ్.ఎంసి అధికారులు

# ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి

హైదరాబాద్‌కు పేరు తెచ్చేలి బోనాల నిర్వహణ

అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖల సమీక్ష




హైదరాబాద్,జూన్10:
నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్లఉ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు- చెప్పారు. జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా

## అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

మంత్రివర్గ ఉపసంఘం ఆదేశాలు



# ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు

గ్రామసభల అనుమతితోనే అటవీ అధికారుల చర్యలు ఉండాలి

ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో సమీక్షలో మంత్రి సీతక్క



# విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద బీమా పథకం

ఎస్ బి ఐ లో ఖాతా తెరిచిన విద్యుత్ ఉద్యోగులకు కేవలం ప్రమాద బీమా నే కాకుండా పెళ్లి, విద్యాపరమైన ఆర్థిక సహాయం లోను రుణాలు అందించి చేయూతను ఇవ్వనున్నారని తెలిపారు. శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి 80 లక్షల పరిహారం అందుతుందని తెలిపారు. ఈ ఖాతా తెరిచిన ఉద్యోగులు అకౌంట్ లో జీరో బ్యాలెన్స్ ఉన్నప్పటికీ సేవలు వినియోగించుకోవచ్చు.

.

సహజ మరణం చెందితే పది లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుందని, ఉద్యోగితోపాటు నలుగురు కుటుంబ సభ్యులకు కలిపి 20 లక్షల వరకు బీమా సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. యూనివర్సిటీ నుంచి బయటికి వచ్చిన తర్వాత1990లో తాను ఒక జాతీయ బ్యాంకు కు డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహించానని గుర్తు చేశారు. ఆనాడు ఎడ్యుకేషన్ లోన్ ఇవ్వాలంటే అనేక నిబంధనలు ఉండేవి, అర్బన్ ప్రాపర్టీ లేదా నెలవారి జీతం వచ్చే వారికే ఎడ్యుకేషన్ లోన్ ఇచ్చే వారిని వివరించారు.

విద్యార్థుల బాధలను స్వయంగా చూసినవాడిగా నాడు ఉమ్మడి రాష్ట్రంలో ఎంతోమంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు, ప్రైవేటు ఉద్యోగులు ఉన్నారు వారందరికీ రుణాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది, రూరల్ ప్రాపర్టీ, నెలవారి జీతం లేకున్నా ఎడ్యుకేషన్ లోన్ ఇవ్వాలని బోర్డులో తీర్మానం పెట్టి తాను ఆమోదింప చేశానని గుర్తు చేశారు. నాటి ప్రతిపాదనల మూలంగా డాక్టర్ పట్టాభి ఎడ్యుకేషన్ లోన్, డాక్టర్ పట్టాభి కిసాన్ క్రెడిట్ కార్డు వంటి పథకాలు వెలుగులోకి వచ్చాయని ఆనాడు రవీంద్రభారతిలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి ప్రారంభించామనిడిప్యూటీ సీఎం నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేశారు.

ఈనాటి చదువులకు రెగ్యులర్గా జీతాలు వచ్చే వారు కూడా ఆ ఖర్చులు భరించలేని స్థాయిలో ఉన్నాయి అని తెలిపారు. తాజా పథకంలో విద్య, వివాహ లోన్తో ఉద్యోగస్తులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి ఉద్యోగం నుంచి సీఎం డి వరకు వర్తించే ఈ పథకాన్ని తీసుకురావడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి తృప్తినిచ్చే కార్యక్రమం అన్నారు.

రాష్ట్ర దేశ అభివృద్ధికి అత్యంత ఎక్కువగా ఉపయోగపడే శాఖ విద్యుత్ శాఖ అన్నారు, ఏ ఉత్పత్తి జరగాలన్న విద్యుత్ అనివార్యం, మనిషి బతకడానికి అవసరమయ్యే ఆక్సిజన్ కొద్దిసేపు ఆగితే ఎంత ప్రమాదమో విద్యుత్ సరఫరా కొద్దిసేపు ఆగిన కూడా అంతే ప్రమాదం అన్న పరిస్థితులు ప్రస్తుతం నెలకొని ఉన్నాయని తెలిపారు. 2023 తో పోలిస్తే 2025 లో పిక్ డిమాండ్ 17,162 మెగావాట్లు వచ్చింది గతంతో పోలిస్తే 2000 మెగావాట్ల డిమాండ్ అదనంగా పెరిగిన విద్యుత్ సరఫరా లో చిన్న అంతరాయం లేకుండా రాష్ట్ర విద్యుత్ సిబ్బంది చూసుకున్నారని ఈ సందర్భంగా అందరికీ అభినందనలు తెలిపారు

. రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, ఫ్యూచర్ సిటీ ఇలా రకరకాల ప్రాజెక్టులు రాష్ట్రంలో ప్రారంభం అయ్యాయి, రీజినల్ రింగ్ రోడ్డు తో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే వివిధ క్లస్టర్లతో ప్రపంచ నలుమూలల నుంచి పెట్టుబడి కోసం అంత హైదరాబాద్కు తరలి వస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు కేంద్రంగా మారిందని, తెలంగాణ రైజింగ్ రైజింగ్ అంటూ అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ ఉత్పత్తి పెంచడంతోపాటు కాలుష్య రహిత గ్రీన్ ఎనర్జీని సమకూర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో పనిచేస్తుందని వివరించారు. గత పది సంవత్సరాలు ప్రత్యేక విద్యుత్ పాలసీ లేకపోవడంతో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వెనుకబడిపోయామని వివరించారు

. ఈ లోటును గుర్తించి ప్రభుత్వం ఏర్పడగానే 2025 న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చాం, రాష్ట్రంలోని ఓనర్ లోని వాడుకోవడమే కాకుండా దేశవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వనరుల సమీకరణకు ప్రయత్నం చేస్తున్నాం 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. ఒకవైపు ఉత్పత్తి పెంచుకుంటూనే సరఫరాలో 75% టార్గెట్ కు చేరుకోగానే సరఫరా వ్యవస్థను అప్డేట్ చేసుకుంటూ ముందుకు పోతున్నామని అందుకే అదనంగా రెండు వేల మెగావాట్ల పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ రాష్ట్రంలో రెప్పపాటు అంతరాయం లేకుండా ఈ వేసవిలో విద్యుత్ సరఫరా జరిగిందని డిప్యూటీ సీఎం వివరించారు.

ఈ పథకం ద్వారా విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలు ధైర్యంగా, నమ్మకంగా, భరోసాతో ముందుకు పోతాయన్న విశ్వాసాన్ని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ అగ్రస్థానంలో ఉండాలని సిబ్బంది ఈ లక్ష్యసాధనకు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ సీఎం డి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

హైదరాబాద్,జూన్10:

హైదరాబాద్ను అంతర్జాతీయ సినీ సిటీగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. నగరంలో మరింతగా సినీరంగం అభివృద్ధి చెందాలని ఆశించారు. ఇందుకు తగుచర్యలు అవసరమని అభిప్రాయపడింది. సినీరంగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్ బాబుతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ– పేర్కొంది. సినిమా షూటింగ్లకు పోలీసు, ఫైర్, మున్సిపాలిటీ– తదితర శాఖల అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అనుమతులు పొందేందుకు ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్లో ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని భట్టి విక్రమార్క సూచించారు. థియేటర్లలో తినుబండారాల ధరలను నియంత్రించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి, మంత్రులు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్కు గతంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల్లో ప్రస్తుతం నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలపాలని కేబినెట్ సబ్ కమిటీ– ఆదేశించింది. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని తెలిపారు. ఈనెల 14న గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ– సీఎం దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎఫ్డీసీ ఛైర్మన్ దిల్ రాజు, కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక సీఎస్ రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ బోనాలకు20 కోట్లు విడుదల

బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరుతున్నామన్నారు. భక్తులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు.

గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు– విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోన్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటు–న్నట్లు– మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఏడాది తొలి బోనం జూన్ 26న చారిత్రాత్మక గోల్కొండ కోటలో ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తర్వాత వరుసగా బల్కంపేట ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు జరగనున్నాయి. బోనాల పండుగను రాష్ట్ర గౌరవానికి మారు పేరుగా మార్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు– కేటాయించింది. పండుగకు ముందు దేవాలయాల అభివృద్ధికి ఇవ్వబోయే చెక్కులను రెవెన్యూ మరియు ఎండోమెంట్స్ శాఖలు సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ప్రత్యేకంగా హైదరాబాద్ నగరానికి గుర్తింపు తీసుకొచ్చే బోనాల ఉత్సవాలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. బోనాల పండుగను ఏ అడ్డంకులు లేకుండా నిర్వహించేం దుకు జీహెచ్ఎంసీ, శానిటేషన్, రెవెన్యూ, లైటింగ్, వాటర్ ఫెసిలిటీ–, కంట్రోల్ రూమ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. పోలీసు శాఖ లా అండ్ ఆర్డర్ పరంగా అప్రమత్తంగా ఉండాలి. అన్ని శాఖలతో సమన్వయం పెంచి పండుగ వేళ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అధికారులు తమ బాధ్యతను కేవలం ఉద్యోగంగా కాకుండా, భక్తి భావంతో సేవగా భావించి ప్రతి చర్యను శ్రద్ధగా చేయాలని మంత్రి సూచించారు. ప్రత్యేకించి ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో బోనాల పండుగ విజయవంతంగా జరిగితే, ఇది హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకొస్తుంది అని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అందరూ బాధ్యతగా తమ పనిని నిర్వహించి, నృత్యాలు, ఊరేగింపులు, సంప్రదాయ వేడుకలతో బోనాలను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వివిధ సంక్షేమ హాస్టల్స్,కేజీబీవీలు,రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ మరింత మెరుగ్గా సమర్థవంతంగా ఉండాలి.

మెదక్ ప్రతినిధి :

మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు వివిధ సంక్షేమ హాస్టల్స్ ప్రిన్సిపల్స్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, వార్డెన్స్ తో 2025-26 సంవత్సరంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు,రెసిడెన్షియల్ పాఠశాలలు,సమర్థ నిర్వహణకు కలెక్టర్ తగు సూచన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ సంక్షేమ
హాస్టల్స్ మరింత మెరుగ్గా నిర్వహణ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

క్షేత్రస్థాయిలో సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్ స్థాయిలో ఆకస్మిక సందర్శించినప్పుడు సంక్షేమ హాస్టల్ నిర్వాహకులు విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందిస్తూ పరిశుభ్రమైన ఆహారం అందించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు.

గత సంవత్సర అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం ప్రభుత్వ విద్యాసంస్థల్లో సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల నిర్వహణ పటిష్ట కార్యాచరణ ద్వారా
అవగాహన సదస్సులో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో పగడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.

ప్రతి విద్యాసంస్థల్లో టీచింగ్ నాన్ టీచింగ్, ఉపాధ్యాయులు, కుక్, కమాటీలతో సమావేశాలు నిర్వహించుకుని చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో బుష్ క్లియరెన్స్ చేపట్టాలని, మరుగుదొడ్ల పరిశుభ్రత తో పాటు తప్పనిసరిగా లైట్స్ ఉండాలని, విద్యార్థులతో ఎవరు కూడా ఇతర పనులు చేయించవద్దని, నాణ్యమైన గుణాత్మక విద్య, అందించడంతో పాటు మానసిక శారీరక, దృఢత్వానికి ఆసక్తికరమైన క్రీడలు మీద విద్యార్థినీ విద్యార్థులు మొగ్గు చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సురక్షితమైన ఆహారాన్ని సిద్ధం చేయడానికి, కుక్,కమాటీలు, వంట చేసే సిబ్బంది తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తప్పనిసరిగా మాస్కు ధరించాలని,చేతులు శుభ్రంగా కడుక్కోవడంతోపాటు
వంటగది పరిశుభ్రత అనేది వ్యాధులు,ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి చాలా ముఖ్యం అని తెలిపారు. వంటగది ఉపరితలాలు మరియు పనిముట్లను శుభ్రపరచడం,ఆహారాన్ని సరిగ్గా నిల్వ చేయడం వంటి అంశాలను

పరిగణలోకి తీసుకోవాలన్నారు.

వంట చేసే సిబ్బందికి తప్పనిసరిగా టీ హబ్ సమన్వయంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తద్వారా వారి హెల్త్ ప్రాబ్లమ్స్ ముందే గుర్తించవచ్చు అన్నారు. కూరగాయ నిల్వలు వంట ఉండే సామాగ్రి భద్రపరిచి విధానం, స్టోర్ రూమ్ పరిశుభ్రత చర్యలు చేపట్టాలన్నారు. కాలం చెల్లిన వంట వండే నిత్యవసర వస్తువులు ఎట్టి పరిస్థితుల్లో వాడవద్దని తెలిపారు. స్టోర్ రూమ్ లో నిత్యవసర వస్తువులు ఒక్కసారి ఓపెన్ చేసి వాడి భద్రపరిచేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.

వంట వండటం వండిన తదుపరి ఆహార నాణ్యతలను
టేస్ట్ చేయడం అనేది ఫుడ్ కమిటీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార నాణ్యతల కు సంబంధించి రిజిస్టర్ పెట్టుకుని రిజిస్టర్లో ఏ రోజుకు ఆరోజు ఫుడ్ టెస్టింగ్ చేసిన వారి పేర్లు సంతకాలతో పాటు నమోదు చేయాలన్నారు. రుచి శుచికరమైన ఆహారం మాత్రమే విద్యార్థినీ విద్యార్థులకు అందించాలని తద్వారా
ఆరోగ్యకరమైన జీవనశైలి ఉండడంతోపాటు చదువులతో ఆసక్తి కనబరుస్తారని తెలిపారు పేరెంట్ టీచర్స్ సమావేశాలు నిర్వహించినప్పుడు వారితో సమన్వయంగా మెలగాలని ప్రభుత్వ విద్యా బోధనపై పిల్లల సత్ప్రవర్తన పై ప్రభుత్వ విద్యాసంస్థల వసతులుచర్చించుకొని, తద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ కేజీబీవీలలో సీసీటీవీల కెమెరాల అమరిక పూర్తయిందని పటిష్ట పర్యవేక్షణకు కలెక్టరేట్ కార్యాలయం ద్వారా మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఇంటర్నెట్ సౌకర్యం మెరుగుపరచుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థినీ విద్యార్థులకు సంబంధించి ఏ ఒక్క సంఘటన జరగటానికి వీలులేదని చెప్పారు. ప్రభుత్వవిద్యాసంస్థలను నిర్వహించేటప్పుడు సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించి ఇటువంటి సంఘటనలు జరగడానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి.ఇ.ఓ రాధా కిషన్ ,గిరిజన సంక్షేమ అధికారిని నీలిమ,ఎస్సీ సంక్షేమ అధికారిని శశికళ, బీసీ సంక్షేమ అధికారి జగదీష్,మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ప్రభుత్వ సంస్థల ప్రిన్సిపల్స్,కేజీబీవీ ప్రత్యేక అధికారులు,వార్డెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా మొహర్రం ఊరేగింపు

పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు ఏర్పాటు– చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి అధికారులు బారికేడింగ్ ఏర్పాటు– చేయాలని ఆదేశించారు. మొహర్రం
ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రధాన ఊరేగింపు ప్రారంభం కానున్న బీబీకా–ఆలం పరిసరాల ప్రాంతంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు– చేయాలన్నారు. ఆశుర్ ఖానాలకు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. వైద్య శిబిరాలు, అంబులెన్స్ లను కూడా అందుబాటు–లో ఉంచాలని అన్నారు.

ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, చార్మినార్, బహదూర్పురా, యాకత్ పురా, నాంపల్లి, కార్వాన్ ఎంఎల్ఏలు మీర్ జుల్ఫెకర్ అలీ, మహమ్మద్ ముబీన్, జాఫర్ హుస్సేన్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొహియుద్దీన్, ఎంఎల్సీలు మీర్జా రియాజ్ ఉల్ హసన్, అమీర్ అలీ ఖాన్, బల్మూరి వెంకట్, వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ– ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్, జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్వి కర్ణన్, హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సివి ఆనంద్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ ఎండి అశోక్ రెడ్డి, మైనారిటీ– సంక్షేమ శాఖ కార్యదర్శి, వక్ఫ్ బోర్డు సిఈఓ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్హౌస్కు వెళ్లి కేసీఆర్తో భేటీ– అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు– సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు– సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు– చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్లతో విచారణ ముగిసింది.

## ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

హైదరాబాద్,జూన్10(ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కెలాగా జిఓ నెం.3ను పునరుద్ధరించాలన్న పక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు– ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం మంత్రి సీతక్క అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో గిరిజన, ఆదివాసి ఎంఎల్ఎల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కానున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మీ, అనిల్ జాదవ్, ఆదినారాయణ, –ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, –ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. రూ. 1,000 కోట్లతో రాజీవ్ యువ వికాశం, రూ. 12,600 కోట్లతో ఇందిర సౌరజల గిరి వికాసం, రూ.17,168 కోట్లతో ఎస్టి ఎస్డిఎఫ్ నిధులతో గిరిజనుల విద్య, ఆరోగ్యం, వసతి, ఉపాధి, మౌలిక వసతుల కల్పన వంటి ప్రజా ప్రయోజన పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్కకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. ఏజెన్సీ పాంత్రాల్లో అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ఎంఎల్ఎలు మంత్రి దృష్టికి తెచ్చారు. గ్రామ సభల అనుమతులు లేకుండా, పెసా చట్టాలను ఉల్లంఘిస్తు అటవీ అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ –టైగర్ రిజర్వు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ తెచ్చిన జిఓ నెం.49ను ఉపసంహరించుకోవాలని ఎంఎల్ఎలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గ్రామసభ అనుమతి లేకుండానే గ్రామంలో ప్రవేశించి ఫారెస్ట్ ఏరియా పేరుతొ భూములను స్వాదీనం చేసుకోవడాన్ని వారు తప్పుపట్టారు. గ్రామసభ అనుమతి లేకుండా గిరిజన గ్రామల్లో, పొలాల్లో అటవీశాఖ అధికారులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించింది. రాజీవ్ యువ వికాసం, ఇందిర సిరి జల
వికాసం, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పై ప్రదానం గా చర్చ జరిగింది. డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఐటిడిఎల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు సాధించుకున్నామన్నారు. ఎస్టిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రత్యేక కోటా కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరా సౌర జల గిరి వికాసం ద్వారా గిరిజన రైతుల భూముల్లో సిరులు పండించబోతున్నామన్నారు. గిరిజన సంక్షేమ శాఖను ముఖ్యమంత్రి బలోపేతం చేసే దిశలో అడుగులు వేస్తున్నారన్నారని, రూ. 17,168 కోట్లు– కేటాయించారని తెలిపారు. పెసా నిబంధనలకు విరుద్ధంగా అటవీ శాఖ తెచ్చిన జిఓ 49 ని ఉపసంహరించుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్ఎలు కోరుతున్నారన్నారు. వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంట్టామని మంత్రి సీతక్క హామినిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖలో పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని సిఎం, డిప్యూటీ– సిఎం దృష్టికి తీసుకెళ్లి విడుదల చేయిస్తామని తెలిపారు. మన సంస్కృతితోనే మన అస్థిత్వం కపాడబడుతుందని, అందుకే మన సంస్కృతిని, కళలను కపాడుకునేలా చర్యలు తీసుకుంమని చెప్పారు. గిరిజన విద్యా సంస్థల్లో జాతి గొప్పతనాన్ని చాటేలా మన అటలు, పాటల ద్వారా మన సంస్కృతిని చాటి చెప్పేల చర్యలు తీసుకుందాంమన్నారు. జననం నుంచి మరణం వరకు ఆదివాసుల జీవితాలను అక్షర బద్ధం చేసి భవిష్యత్తు తరాలకు అందిద్దామన్నారు. భద్రాచలం లో ఏర్పాటు– చేసిన –ట్రైబల్ మ్యూజియం తరహాలోనే ఇతర ఐటిడిఎల్లో మ్యూజియంలను, లైబ్రరీలను ఏర్పాటు– చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియాలో ప్రత్యేక జాబ్ మేళాలను ఏర్పాటు– చేసి యువతకు ఉపాధి మార్గాలు కల్పిస్తామన్నారు. త్వరలో మహబూబాబాద్, ఆసిఫాబాద్లలో జాబ్ మేళాలు ఏర్పాచు చేస్తామని, గిరిజన సంక్షేమ శాఖలో అంతర్ భాగంగా ఉన్న సంస్కృతిక విభాగాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. గతంలో ఐటిడిఎ పరిధిలో ఉన్న 26 శాఖలను తిరిగి ఐటిడిఎ గోదుగు కిందికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. అంబేద్కర్ ఓవర్సిస్ స్కాలర్ షిప్లో గిరిజన విద్య సంస్థల్లో చదువుకున్న విద్యార్థులకు 40 నుంచి 50 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. గిరిజన ఎంఎల్ఎల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయాలను అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని సీతక్క హామినిచ్చారు. అంతకు ముందు మంత్రి సీతక్క సంక్షేమ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ కెఫటేరియాను ప్రారంభించి, –ట్రైబల్ దేవాలయాలను దర్శించు కున్నారు. గిరిజనులు, అటవీ ప్రాంత వాసులకే పరిమితమైన చిరు, తృణ ధాన్యాలు, కల్తీకి తావులేని సహజ సిద్ధమైన ఆటవీ ఉత్పత్తులతో తయారుచేసిన చిరుతిళ్లు, వంటకా లను రాష్ట్ర ప్రజలందరికి రుచి చూపేందుకు కెఫ్ ఏర్పాటు– చేసిందన్నారు. అటవీ ఉత్పత్తు లతో తయారుచేసిన చిరుతిళ్లు, ఇతర వంటకాలను ప్రజలందరికీ పరిచయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ వద్ద గల తెలుగు సంక్షేమ భవన్లో గిరిజన మ్యూజియం ముందు గిరిజన ఆహారశాల పేరుతో స్టాల్ ఏర్పాటు– చేశారు. 20 రకాల –ట్రైబల్ వంటకాలు ను అందుబాటు– లో ఉంచారు. మంత్రి సీతక్క గిరిజన వంటలను రుచి చూశారు. గిరిజన ఆడిటోరియంలో ప్రదర్శించిన ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీం పోరాటం, అమరత్వం ఇతివృతంగా రూపొందించిన కొమరం భీమ్ డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శనను గిరిజన ఆదివాసి ఎంఎల్ఎ లతో కలిసి సీతక్క వీక్షించారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసు

అనంతపురం,జూన్10 శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడు గుర్రాలపల్లిలో ఓ మైనర్ బాలికపై రెండేళ్లుగా వేర్వేరుగా 14 మంది కామాంధులు అత్యాచారం చేసిన ఘటనల తీవ్ర కలకలం రేపుతోంది.. అయితే, ఈ కేసులో అరెస్టల పర్వం కొనసాగుతోంది.. గతంలోనే ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా.. తాజాగా, మరో ఏడుగురు నిందితులు అరెస్ట్ చేసిన రామగిరి పోలీసులు.. పుట్టపర్తిలో జిల్లా ఎస్పీ ఎదుట నిందితులను హాజరుపరిచారు.. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వీ రత్న మాట్లాడుతూ.. మైనర్ బాలిక అత్యాచారం కేసులో పారదర్శకంగా దర్యాప్తు చేస్తున్నాం అన్నారు.. ప్రభుత్వానికి ఆపాదిస్తూ కొన్ని మీడియాలు తప్పుడు కథనాలు రాయడాన్ని ఖండిస్తున్నాం అన్నారు.. జిల్లాలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.. జిల్లాలో పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా క్రైమ్ రేట్ 31 శాతం తగ్గినట్టు వెల్లడించారు. కాగా, మైనర్ బాలికపై రెండేళ్లుగా అత్యాచారానికి ఒడిగట్టారు కామాంధులు.. రెండేళు గా బాలిక శరీంపై దాడులు చేస్తూ.. అనేక రకాలుగా చిత్రహింసలకు గురిచేశారు.. ఇక, రెండేళ్లు మౌనంగా ఆ కామాంధుల శారీరక, మానసిక హింసను భరిస్తూ వచ్చిన ఆ బాలక.. తట్టు–కోలేక చివరకు పోలీసులను ఆశ్రయించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చినట్టు– అయ్యింది.. శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో మైనర్ బాలికపై గత
రెండేళ్లుగా వేర్వేరుగా.. పలుమార్లు అత్యాచారం చేశారు కామాంధులు.. ఆమె ప్రైవేట్ పార్ట్స్ బలవంతంగా టచ్ చేస్తూ.. శరీరంపై దాడులు చేస్తూ చిత్రహింసలకు గురిచేస్తూ.. పైశాచిక ఆనందం పొందారులు.. అయితే, మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రామగిరి పోలీసులు. ఈ అత్యాచార కేసును ఛేదించారు.. అందులో ఆరుగురిని అరెస్ట్ చేశారు.. ఇక, తాజాగా, మరో ఏడుగురిని అరెస్ట్ చేయడంతో.. ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్ట్ అయినవారి సంఖ్య 13కు చేరింది..

# మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**జిల్లా వ్యాప్తంగా మహిళల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణకు ప్రణాళిక..**
**చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఇసుక పాయింట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**







ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10( అక్షరంన్యూస్)
–
మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలని, పారదర్శకంగా ఇసుక రవాణా జరగాలని, ఎటువంటి అక్రమాలు జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఇసుక పాయింట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి మహిళా సంఘాలపై ఉన్న నమ్మకంతో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఇసుక పాయింట్ ఏర్పాటు చేసామని, ఇక్కడ ఎటువంటి అవకతవకలు అక్రమాలు జరగడానికి వీలు లేదని అన్నారు. కూపన్ ఆధారంగా మాత్రమే ఇసుక పాయింట్ నుంచి ఇసుక తరలింపు జరగాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని ట్రిప్పులు ఇసుక పోతుంది, ఎవరైనా ఒత్తిడికి గురి చేస్తున్నారా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు.

ఇసుక కూపన్ లను, చెరువు వద్ద లోడ్ అవుతున్న ట్రాక్టర్ వద్ద ఉన్న కూపన్ ను కలెక్టర్ పరిశీలించారు. లోడింగ్ కు ఎంత డబ్బు ఖర్చు అవుతున్నది అడిగి తెలుసుకున్నారు. జేసిబి లను అనుమతించడానికి వీలు లేదని అన్నారు. ఇసుక పాయింటు వద్ద 10 రోజుల్లో చెక్ పోస్ట్ వంటిది మహిళలు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు.

ఇసుక పాయింట్ వద్ద త్రాగుబోతుల సమస్య ఎక్కడ వచ్చినా వెంటనే తహసిల్దార్, పోలీసుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇసుక పాయింట్ నిర్వహణ బాధ్యతలను మహిళా సమాఖ్య లకు అప్పగించడం జరుగుతుందని అన్నారు.

స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ వంటి వినూత్న వ్యాపార యూనిట్లు మహిళా సంఘాల ద్వారా జిల్లాలో మరిన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.

చిన్న మండవ గ్రామంలో జరుగుతున్న ప్రయత్నం నివేదిక వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా కూడా మహిళా సంఘాల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణ అవకాశాలు పరిశీలించాలని కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దారు కె. అనంతరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, ఏపిఎం శ్రీనివాస్ రావు, సింధు గ్రామ సమాఖ్య సభ్యులు బేబీ రాణి, లక్ష్మీ, ఇందిరా, భాగ్యలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**లైసెన్స్ సర్వేయర్ ద్వారా సమస్యల పరిష్కారం వేగవంతం..**
**చింతకాని మండలం వందనం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించిన జిల్లా కలెక్టర్..**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10( అక్షరంన్యూస్)**

నూతన చట్టం భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం చింతకాని మండలం వందనం గ్రామ, గ్రామ పంచాయతీ భవనం ఆవరణలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్లి రెవెన్యూ సదస్సులో నిర్వహిస్తున్న రిజిస్టర్ల ను పరిశీలించి ఎటువంటి భూ సమస్యలు అధికంగా వస్తున్నాయి వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాదా బైనామా కేసులను హై కోర్టు నుంచి అనుమతి రాగానే నిబంధనల ప్రకారం కబ్జాలో ఎవరు ఉన్నారో విచారించి, అర్హుల పేరిట పట్టాలు అందిస్తామని తెలియ జేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆర్.ఎస్.ఆర్. సమస్యలను విస్తీర్ణం ఉంటే సర్వే చేసి పరిష్కరించాల్సి ఉంటుందని, భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో అందించే భూ హక్కుల పట్ల ఏదైనా అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ కోర్టుల్లో ఉచితంగా అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని కలెక్టర్ దరఖాస్తుదారులకు తెలిపారు.

ప్రతి భూ సమస్యకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని దరఖాస్తుదారులకు భరోసా కల్పించాలని అన్నారు. అసైన్మెంట్ భూముల కొనుగోలు చేసింది పేదలు ఉంటే పట్టాలు జారీ చేస్తామని, లేని పక్షంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం త్వరలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి పేదలకు భూముల పంపిణీకి సిద్దపడుతోందని అన్నారు.

భూములకు దారి సమస్య ఉందని ఒక దరఖాస్తుదారుడు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, రెవెన్యూ కోర్టులో ఆర్డర్ పాస్ చేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సర్వే వేగవంతంగా చేసేందుకు ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ అందించి లైసెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు, ప్రస్తుతం సర్వేయర్లకు శిక్షణ అందిస్తున్నామని, త్వరలోనే వీరికి లైసెన్సులు అందించి సర్వే చేస్తామని అన్నారు.

ప్రతి మండల కేంద్రంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేసి అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నామని, మండలాల్లో ఏర్పాటు చేసిన తర్వాత పెద్ద గ్రామాల్లో కూడా గ్రంథాలయాలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

వ్యవసాయ విస్తరణ అధికారులు రెగ్యులర్ గా వచ్చి సలహాలు సూచనలు ఇస్తున్నారా, ఏం పంటలు సాగు చేస్తున్నారు వంటి వివరాలు రైతుల దగ్గర నుంచి కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వసతులు, నాణ్యమైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, ఒక సంవత్సరం పిల్లలను ప్రభుత్వ బడులకు పంపి, పిల్లలలో వచ్చే మంచి మార్పులను గమనించాలని అన్నారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట చింతకాని మండల తహసిల్దార్ కే. అనంత రాజు, పంచాయతీ కార్యదర్శి కే. శ్రీనివాస్, రైతులు, గ్రామస్తులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ పెంపు మార్గాలను మహిళలు అన్వేషించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**స్త్రీ శక్తి భవనం పెండింగ్ పనులకు**
**5 లక్షల రూపాయల చెక్ అందజేసిన కలెక్టర్..**
**చింతకాని మండలం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్..**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 (అక్షరంన్యూస్)**

ఆదాయ పెంపు మార్గాలను మహిళలు అన్వేషించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం చింతకాని మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు.
ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్లి స్త్రీ టీ స్టాల్ షాపు ను పరిశీలించి వ్యాపారం ఎలా నడుస్తుంది, ఆర్థికంగా లాభాలు ఉన్నయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్త్రీ టీ షాప్ దగ్గర కాఫీ త్రాగి డబ్బులను ఫోన్ పే ద్వారా కలెక్టర్ చెల్లించారు.
వ్యాపారం ఎదుగుదలకు వినూత్న పద్దతులు ఆలోచించుకోవాలని కలెక్టర్ సూచించారు. సిటిజన్ సర్వీసెస్ పై శిక్షణ తీసుకొని షీ రాక్స్ సెంటర్ కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. సీజన్ కు అనుగుణంగా స్నాక్స్ అందుబాటులో పెట్టి విక్రయించాలని అన్నారు. వ్యాపారం విస్తరించేందుకు అవసరమైన సహాయ, సహకారాలు ప్రభుత్వం తరపు నుండి పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు.

మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేస్తే ఎలా నడుస్తుందో పరిశీలించాలని అన్నారు. చింతకాని మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనం నిర్మాణ పెండింగ్ పనులకు 5 లక్షలు అవుతుందని కోరగా జిల్లా కలెక్టర్ వెంటనే 5 లక్షల చెక్ ను ఎంపీడీవోకు అందిస్తూ నెల రోజుల లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.



చింతకాని స్త్రీ శక్తి భవనంలో ముందస్తుగా కనీస అవసరాలతో భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు రెగ్యులర్ గా సమావేశం అవుతూ చర్చలు జరిపి ఆదాయ సంపాదన మార్గాలు అన్వేషించాలని, మహిళా మార్ట్, షి రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్ మహిళల నుంచి వచ్చిన ఆలోచనల ప్రకారం ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా మార్ట్ లో ఎటువంటి పదార్థాలు విక్రయించాలో జిల్లా మహిళా సమాఖ్యలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మార్పులు తీసుకుని వచ్చామని, తనకు ఒక సంవత్సరం గడువు ఇచ్చి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం ఎలా అందుతుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసవాల సమయంలో అనవసరంగా సిజేరియన్ ఆపరేషన్ లు జరుగుతున్నా యని, మహిళా సమాఖ్య సమావేశాల్లో ఇటువంటి అంశాలను చర్చించి సాధారణ ప్రసవాల వల్ల కలిగే లాభాలు వివరించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఏక రూప దుస్తుల కుట్టు డబ్బులు చివరి మహిళకు అందించాలని అన్నారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట చింతకాని మండల తహసీల్దారు అనంతరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, ఏపిఎం శ్రీనివాస్ రావు, స్త్రీ టీ షాప్ నిర్వాహకురాలు కె. భవాని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులు సహాయ ఉపకరణముల కొరకు ఈ నెల 18 లోగా దరఖాస్తు చేసుకోవాలి... జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులు 2024-2025 సంవత్సరమునకు గాను శారీరక వైకల్యము, బధిరులు, అంధులకు సహాయార్థం రెట్రోఫిట్టెడ్ మోటరైడ్ వెహికిల్స్, బ్యాటరీ వీల్చైర్స్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్, బ్యాటరీ మిని ట్రేడింగ్ ఆటో వెహికిల్స్, హైబ్రిడ్ వీల్చైర్స్ ఆటాచ్మెంట్ ం వీల్చైర్స్, ల్యాప్టాప్స్, ట్యాబ్స్, 5జీ స్మార్ట్ ఫోన్స్, మూడు చక్రముల ట్రై సైకిల్స్, సాధారణ వీల్చైర్స్, చంక కర్రలు, చేతి కర్రలు, హియరింగ్ ఎయిడ్స్ సంబంధించిన సహాయ ఉపకరణముల పంపిణి కొరకు https://tsobmms.cgg.gov.inఅను ప్రభుత్వ వెబ్సైట్ నందు ఈ నెల 18 వరకు సంబంధిత అన్ని ధృవపత్రములతో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసుకొన్న ఆన్లైన్ ధరఖాస్తు ఫారము, ఇతర ధృవపత్రములు జతపరిచి జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయము, రూం నెంబర్ ఎస్– 31, కలెక్టరేట్, ఖమ్మం నందు సమర్పించాలని సంక్షేమ అధికారి అన్నారు.జిల్లాలోని దివ్యాంగులు ఇట్టి ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరములకు జిల్లా సంక్షేమ అధికారి, సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము, (కలెక్టరేట్), వి.వి.పాలెం, ఖమ్మం నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## క్లినికల్ శిక్షణ కొరకు జూన్ 21లోగా దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 (అక్షరంన్యూస్)

ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి, జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూన్ 21లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థులు సాంస్కృతిక పోటీల్లో రాణించాలి.



## జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ .

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 10 / అక్షరం న్యూస్ - :
ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పుస్తకాల పురుగులుగా మారుతున్నారని, అలా కాకుండా సాంస్కృతిక పోటీల్లో, క్రీడల్లో రాణించినప్పుడే వారు మానసిక ఉల్లాసంగా ఉంటారని జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని రైల్వే ఫంక్షన్ హాల్ నందు కొత్తగూడెం ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సూపర్ డాన్స్ సీజన్ -10 పోటీలకు ముఖ్య అతిథిగా కామేష్ హాజరై డాన్స్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం నుంచి రాత్రి వరకు కేవలం పుస్తకాలకే పరిమితం చేస్తున్నారని అన్నారు. ఇలా చేయడం వల్ల వారిలో దాగి ఉన్న కళలను బయటకు తీయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలా కాకుండా ప్రతీ ఒక్కరిలో అంతర్లీనంగా ప్రతిభ దాగి ఉంటుందని ఆ ప్రతిభను గుర్తించి, వారికి తగిన శిక్షణను ఇస్తే అద్భుతాలు సృష్టించవచ్చునని అన్నారు. డాన్స్ పోటీలకు విచ్చేసిన చిన్నారులను చూస్తుంటే ముచ్చటేస్తుందన్నారు. ఎలాంటి బెరుకు లేకుండా చిన్నారులు అద్భుతంగా తమ నృత్యాన్ని ప్రదర్శించారని కొనియాడారు. కొత్తగూడెం కళాకారులు జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర,జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. సూపర్ డ్యాన్సర్ 1వ సిరీస్ వల్లే 10 సిరీస్ పోటీలు చాలా చక్కగా నిర్వహించిన డాన్స్ మాస్టర్ ప్రభురాజ్ ను ప్రత్యేకంగా అభినందించారు





ఈకార్యక్రమంలో తెరాలా లక్ష్మీ వీరభద్రం, భవాని, ఆలీ, పుష్కల్, కమల్, కృష్ణ,యాకూబ్, వినయ్, గోవింద్, క్రాంతి కుమార్, శ్రీను, పూల రవీందర్, శ్యామ్, ప్రవీణ్, పద్మప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీలకు రావాల్సిన నిధులు, వాటాలు ఖచ్చితంగా వారికే అందే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలి.





## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.

**వనపర్తి జూన్ 10. (అక్షరం న్యూస్)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలలో ఎస్సీ ఎస్టీలకు రావాల్సిన నిధులు, వాటాలు ఖచ్చితంగా వారికే అందే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు.

మంగళవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ బృందం సభ్యులు వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఐ.డి. ఒ సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా అధికారులు, జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘం నాయకులతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో చైర్మన్ సమీక్ష నిర్వహించారు.

ఎస్సీ ఎస్టీ చైర్మన్ ఐడిఓసికి చేరుకోగానే జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అదనపు కలెక్టర్లు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సమీక్షలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చైర్మన్ జిల్లాలోని ముఖ్యమైన శాఖల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలలో ఎస్సీ ఎస్టీలకు దక్కాల్సిన వాటా దక్కిందా లేదా అనే వివరాలు ఆరా తీసారు.

ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవం విధిగా నిర్వహించాలని దానికి సంబంధించిన ఒక సంవత్సరము ప్రణాళిక ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. పౌర హక్కుల సమావేశము మొక్కుబడిగా కాకుండా గ్రామము చావడిలో లేదా పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులకు, మీడియా వాళ్లకు ముందుగానే సమాచారం ఇవ్వాలని సూచించారు.

పౌర హక్కుల సమావేశంలో ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు వాటిని ఏ విధంగా పొందవచ్చు అనే విషయాల పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

దీనితో పాటు ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం తప్పకుండా నిర్వహించాలని, లేని పక్షంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద వచ్చే నిధులను ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి మాత్రమే కేటాయించాలని, ఏదైనా శాఖ ద్వారా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లిస్తే సంబంధిత అధికారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

వనపర్తి జిల్లాలో క్రిమినల్ కేసుల సంఖ్య ఇతర జిల్లాలతో పోల్చుకుంటే చాలా తక్కువ ఉందని, జిల్లా పోలీస్ శాఖ మంచి పనితీరు వల్ల మాత్రమే ఇది సాధ్యమైందని అభినందించారు. జిల్లాలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ ఉండాలని ముఖ్యంగా ఎస్సీ ఎస్టీలు ఆత్మగౌరవం కొరకు భావోద్వేగంతో ఉంటారని పోలీసు అధికారులు వారితో ఫ్రెండ్లీగా ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో ఎస్సీ ఎస్టీకి సంబంధించిన రెవెన్యూ సమస్యలు చాలా తక్కువగా ఉన్నాయని అందుకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ను చైర్మన్ అభినందించారు. ప్రభుత్వం ధర భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకుంటూ ఎస్సీ ఎస్టీల భూ సమస్యలు అన్ని పరిష్కరించి భూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం ద్వారా ఎస్సీ ఎస్టీ లకు రావాల్సిన కేటాయింపులు పారదర్శకంగా ఇవ్వాలని సూచించారు.

వనపర్తి పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ స్థాపనకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ కు సూచిస్తానని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ ఎస్టీ సమస్యలు ఏమున్నా సంఘం నాయకులు కమిషన్ దృష్టికి తీసుకు వస్తె తప్పకుండా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు రావాల్సిన పరిహారం సకాలంలో మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్లలో 1300 ఇళ్లు ఎస్సీ ఎస్టీ లకు కేటాయించినట్లు తెలియజేశారు. ఆయా శాఖల ద్వారా ఎస్సీ ఎస్టీ లకు కేటాయించాల్సిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిబంధనల



ప్రకారం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని నల్ల చెరువుకు డా. బి. ఆర్ అంబేద్కర్ చెరువుగా నామకరణం చేయడం జరిగిందని, అక్కడ డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 2023 సంవత్సరంలో 19 ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు అవ్వగా 18 చార్జి షీట్లు ఫైల్ చేయడం జరిగిందన్నారు. 2024 లో ఎస్సీ 32, ఎస్టీ 8 వెరసి 40 కేసులకు గాను 36 ఛార్జీ షీట్ నమోదు చేయడం జరిగిందన్నారు. 2025 లో 7ఎస్సీ, 2 ఎస్టీ వెరసి 9 కేసులు నమోదు అయ్యాయని 5 ఛార్జీ షీట్ చేసి 2 విచారణలో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 48 కేసులకు మొదటి దశలో పరిహారంగా 27,20,000 ఇవ్వడం జరిగిందని, రెండవ దశలో 25 కేసులకు రూ.40,00,000 పరిహారం కింద ఇవ్వడం జరిగిందన్నారు. రాజ్యాంగం ఇచ్చిన నిబంధనల ప్రకారం ఎస్సీ ఎస్టీ లకు అండగా ఉండి న్యాయం చేయడం జరుగుతుందని చైర్మన్ కు తెలియజేశారు. సంఘం నాయకుడు గంధం నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో మూడు సంవత్సరాల నుండి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం లేదని, పౌర హక్కుల సమావేశం ఎస్సీ కాలనీల్లో కాకుండా గ్రామ చాకడిలో నిర్వహించే విధంగా జిల్లా యంత్రాంగానికి సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, కమిషన్ సభ్యులు కె. నీల దేవి, రాంబాబు నాయక్, కే. లక్ష్మీ నారాయణ, జె. శంకర్, ఆర్. ప్రవీణ్, ఈ డి ఎస్సీ కార్పొరేషన్ మల్లికార్జున్, జిల్లా అధికారులు, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సి. ఐ లు, ఎస్సై లు, తహశీల్దార్లు , విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ఏరువాక పౌర్ణమి.

**బసవన్నలను ఊరేగించిన రైతులు.**



**సంగారెడ్డి/అందోల్/రాయికోడ్/జూన్10/అక్షరం న్యూస్:-**
అన్నదాతకు,రైతు సోదరులకు అత్యంత ప్రియమైన పండుగ ఏరువాక పౌర్ణమిని మంగళవారం రాయికోడ్ మండలంలోని మహాభత్పూర్ గ్రామంలో వైభవంగా జరుపుకున్నారు. గ్రామానికి చెందిన రైతులు సాయంత్రం బసవన్నలను ఊరేగించారు.. ఉదయం నుంచి బసవన్నలను కాలియందియలతో, మెడలో కొత్త గంటలతో, కొమ్ములకు కొత్త అందాలను తీర్చి దిద్ది ఊరంతా ఊరేగించారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయం చుట్టూ ఎడ్ల బండ్లతో ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి రైతులంతా ఆనందంగా ఉండాలని కోరుతూ ఏరువాక పౌర్ణమి వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగు మందులపై విక్రయాలపై సమాచారం ఇవ్వండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ కేసరి జూన్ 10**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై పరంగల్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి ఆవిష్కరించారు.ఈ నకిలీ విత్తనాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తుతే పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని. నకిలీ విత్తనాలను విక్రయాలను నియంత్రియించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని. ఇప్పటికే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం ఒక కోటి 23 లక్షల విలువ నకిలీ పురుగు మందులు, విత్తనాలతో పాటు పెద్ద ఎత్తున గడ్డి మందును స్వాధీనం చేసుకోవడం తో పాటు 14మంది నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించడం జరిగిందని. ఇకపై ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫోన్ నంబర్ 7799848333 ఫోన్ నంబరకు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్ విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

# మరోమారు రాజాసింగ్ హాట్ కామెంట్స్

**జూబలీ హిల్స్ ఉప ఎన్నికపై అప్పుడే రాజకీయాలు**

**సొంత కులం వారికే టిక్కెట్ వచ్చేలా యత్నాలు**

హైదరాబాద్,జూన్10: గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం కుల సమీకరణ ఆధారంగా బీజేపీ అభ్యర్థిని నిర్ణయించ బోతుందంటూ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా ఆయన వ్యాఖ్యానించారు. దీంతో జూబ్లీహిల్స్ టికెట్ రెడ్డి సామాజిక వర్గానికేనంటూ పార్టీలో ఓ చర్చ ప్రారంభమైంది. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక ఆరు నెలల తర్వాత ఉంటుందని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ముస్లిం ఓట్ బ్యాంకును బీఆర్ఎస్‌కి ఎంఐఎంలు విక్రయించారని ఆయన విమర్శించారు. అయితే రానున్న ఉప ఎన్నికల్లో ముస్లిం ఓటు బ్యాంకును ఎంఐఎం నేతలు.. బీఆర్ఎస్ పార్టీకి అమ్ముతారా? లేక కాంగ్రెస్ పార్టీకి విక్రయిస్తారా? అనేది చూడాలన్నారు.
ఇక బీజేపీ విషయానికి వస్తే.. గతంలో కుల రాజకీయం జరిగిందన్నారు. మరి ప్రస్తుతం కూడా కుల రాజకీయం జరుగుతుందా? లేక పార్టీలోని సీనియర్లకు అవకాశం ఇస్తారా? అనేది చూడాల్సి ఉందని ఎమ్మెల్యే రాజా సింగ్ అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో సోమవారం మరణించారు. ఈ నేపథ్యంలో మరికొన్ని నెలల్లో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. మరోవైపు ఇటీవల హైదరాబాద్‌లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రముఖులు సైతం ఇదే కార్యక్రమానికి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకరిస్తే.. తెలంగాణ అభివృద్ధి దూసుకుపోతుందన్నారు. ఈ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆ క్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. కిషన్ రెడ్డికి, ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య అంతర్గతంగా కోల్డ్ వార్ నడుస్తుందంటూ పార్టీలో చర్చ నడుస్తోందనే ఓ ప్రచారం సాగుతోంది.

# జల్సాల కోసం దొంగతనాలు

**జంట దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు**

మెదక్,జూన్10: పనీపాటా లేకుండా జల్యాలు చేయడం కోసం దొంగతనాలను కొందరు ఎంచుకుంటున్నారు. చైన్ స్నాచింగ్స్, ఇళ్లలో చోరీలు చేస్తూ అందిన కాడికి దోచుకుంటు-న్నారు. పురుషులతో పాటు- కొందరు మహిళలు కూడా దొంగతనాలకు పాల్పడుతున్నారు. అయితే తాజాగా ఓ విచిత్ర దొంగల బండారం బయటపడింది. సహజీవనం చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ ప్రేమికులు దొరికి పోయారు. ఈజీ మనీకి అలవాటు- పడి దొంగతనాలను వృత్తిగా ఎంచుకుని చోరీలు చేస్తున్నారు. ఈ ఘటన మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది. బెట్టింగ్ లకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న వీరిని మెదక్ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. పెంట(30), వరలక్ష్మి(30) సహజీవనం చేస్తూ దొంగతనాలు చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం బయట తిరగడానికి కామారెడ్డి జిల్లాలో పల్సర్ బైక్ చోరీ చేసింది ఈ జంట. ఈ నెల 7న గజ్వేల్ బస్టాండ్ లో ఒంటరిగా ఉన్న మహిళను టార్గెట్ చేసి మాయమాటలు చెప్పి బైక్ పై ఎక్కించుకున్నారు ప్రియుడు, ప్రియురాలు. తర్వాత పరికిబండ వద్ద మహిళకు మద్యం తాగించి మత్తులో దించి ఒంటిపై నగలు ఎత్తుకెళ్లారు. ఈ క్రమంలో దండుపల్లి వద్ద పోలీసుల వాహన తనిఖీల్లో దొంగ ప్రేమికులు పట్టుబడ్డారు. నిందితుల నుంచి 1.25 తులాల బంగారం, 50 తులాల వెండి, పల్సర్ బైక్, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. తూప్రాన్ డిఎస్పీ నరేందర్ గౌడ్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

# జూలైలో ఇంజనీరింగ్ కౌన్సిలింగ్

**ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి**

హైదరాబాద్,జూన్10
వచ్చే జులై మొదటివారంలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ నిర్వహించ నున్నట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. ఆగస్టు 14లోపు ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ పక్రియ పూర్తి చేస్తామన్నారు. అనుమతి లేకుండా కొందరు విద్యాసంస్థలు నడుపుతున్నారు.. వాటిలో విద్యార్థులు చేరుతున్నారు. నెక్స్ట్ వేవ్, బైట్ ఎక్స్ఎల్ టె-క్ ఎడ్, లీప్ స్టార్ట్, ఇం-టె-ల్లిపాత్ సంస్థలకు నోటీసులిచ్చాం. వివరణ కోసం ఈనెల 13 వరకు విద్యాసంస్థలకు గడువు ఇచ్చాం. డీమ్డ్ వర్సిటీతో ఒప్పందం చేసుకున్నట్టు- విద్యాసంస్థలు చెబుతున్నాయి. ఇంజినీరింగ్ విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నాయి. డీమ్డ్ వర్సిటీల అంశం కోర్టు పరిధిలో ఉంది. బీ కేటగిరీ సీట్ల అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. బీ కేటగిరి సీట్ల కేటాయింపుపై ప్రభుత్వానికి లేఖ రాశాం. సిలబస్ మార్పుపై కసరత్తు చేస్తున్నాం. కోర్సుల ఎంపికపై విద్యార్థులకు హెల్ప్‌లైన్ ఏర్పాటు- చేస్తాం. ఉన్నత విద్యామండలిలో సంస్కరణలపై ప్రభుత్వానికి ప్రతిపాదించాం అని బాలకిష్టారెడ్డి తెలిపారు.

# వైరా కాంగ్రెస్ పార్టీలో అంబరాన్నంటిన సంబరాలు..

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా కట్ల రంగారావు నియామకం పట్ల హర్షధ్వ రేఖాలు..

### ఘనంగా సన్మానాలు..బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

?

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నిన్న ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో వైరాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల రంగారావు ను అధిష్టానం నియమించడం పట్ల వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. వైరాలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పలు కుల సంఘాలు ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైరా లోనికాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మరియు స్థానిక క్రాస్ రోడ్ నందు బాంబులు పేల్చారు అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కట్ల రంగారావు విద్యార్థినాయకుడి నుండి

ప్రస్తుత పీసీసీ ప్రధాన కార్యదర్శి వరకు 35 సంవత్సరాల పాటు ఎన్నో పదవులు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని గత బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో ఉద్యమాలు నిర్వహించి వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి పార్టీ అభ్యున్నతి కోసం కృషిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేచర్ల నాగేశ్వరావు సయ్యద్ అన్వర్ రేచర్ల పుల్లయ్య ధర్నా రాజశేఖర్ పనితీ సైదులు పనితి శీను గుత్తికొండ వీరబాబు వీరాంశెట్టి సీతారాములు రేచర్ల సత్యం జాలాది రామకృష్ణ తేజావత్ రామకృష్ణ ముదిగొండ్ల మహేష్ మోల దుర్గాప్రసాద్ గుడిమళ్ల రత్తయ్య ఐలూరి మోహన్ రెడ్డి యామాల భాస్కర్ రేచర్ల విశ్వనాథం కంభంపాటిసత్యనారాయణ షేక్ రహీం కట్ల నాగరాజు కట్ల సంతోష్ షేక్ మోసిన్ శీలం ప్రభాకర్ రావు నరసింహారావు కురిసేటి వెంకటేశ్వర్లు తాండ్ర సైదులు గుత్తా నాగరాజు అబ్బురికాంతయ్య అమర్లపుడి నవీన్ దగ్గుపాటి రవి నాగరాజు షేక్ అఫ్జల్ షేక్ అంజద్ పాషా రేచర్ల రామారావు రేచర్ల శీను కట్ల సాయి ఓర్సు ఎల్లయ్య బొల్లం రామయ్య గద్దల నరసింహారావు మంద జీవన్ నారాయణ బండ్ల కృష్ణ నబి అహ్మద్ తమ్మారపు శ్రీకాంత్ అడ్డు చింటూ కృష్ణ శీను తదితరులు పాల్గొన్నారు.





## బీజేపీ సీనియర్ కార్యకర్త హఠాన్మరణం





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-10(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామం లో బీజేపీ పార్టీ సీనియర్ కార్యకర్త గున్నాల రమేష్ గౌడ్ (కిక్)(44) ఉదయం లేవగానే మంచి నీరు అడిగి త్రాగి ఆటే కుప్పకూలీ మృతి చెందాడని కుటుంబికులు తెలిపారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి సిరిసిల్ల అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి జిల్లా కార్యదర్శి మీస సంజీవ్ మండల అధ్యక్షుడు సౌల క్రాంతికుమార్, లు చీకోడ్ చేరుకొని పార్థివ దేహం పై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.తమతో ఎంతో కలిసి మెలిసి ఉండే రమేష్ హఠాన్మరణంతో తమను ఎంతగానో కలిచి వేస్తుందని పలువురు నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.బీజేపీ మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి మాట్లాడుతూరమేష్ మృతి భారతీయ జనతా పార్టీకి తీరని లోటని,నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి బీజేపీ పార్టీలో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారనిచివరి శ్వాస వరకు బీజేపీ పార్టీ ఎదుగుదలకు గణనీయంగా కృషి చేశారన్నారు.పలువురు నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పెద్ద ఎత్తున చేరుకుని అంత్యక్రియలలో పాల్గొని నివాళులర్పించారువీరితో పాటు ఎల్లారెడ్డిపేట మాజీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి బిజెపి సీనియర్ నాయకులు బాధ నరేష్ శ్రీనివాసరావు కోల కృష్ణ మహేందర్ కొంపల్లి రాజేందర్ గోపాల్ రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి..

### పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకోవాలి : తహసీల్దార్ సురేష్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -10(అక్షరం న్యూస్ )**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతిని వ్యవసాయదారులు రెవెన్యూ సదస్సులో పాల్గొని, సమస్యల పరిష్కారం కోసం సద్వినియోగం చేసుకోవాలని ముస్తాబాద్ తహసీల్దార్ సురేష్ తెలిపారు మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా ముస్తాబాద్ మండలంలో చీకోడ్ గ్రామంలో రెవిన్యూ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి వచ్చే అధికారులకు సహకరించి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. రైతులు తమ భూముల సమస్యల కోసం అర్జీలను సమర్పించినట్లయితే వాటిని పరిశీలించి నిబంధనల మేరకు సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారుఈ. కార్యక్రమంలో ముస్తాబాద్ తహసీల్దార్ సురేష్ తో పాటు,,ఆర్ ఐ రఘు ,పంచాయతీ కార్యదర్శి,రెవెన్యూ సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు కొప్పు రమేష్, కరెడ్ల కొండల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడ మండలానికి కెనరా బ్యాంక్ మంజూరు చేయించిన జాతీయ యస్ టి కమిషన్ జాటోత్

### హుస్సేన్ నాయక్ గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ కొత్తగూడ మండల నాయకులు



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ జూన్ 10(అక్షరం న్యూస్)**

కొత్తగూడ మండలానికీ కెనరా బ్యాంక్ మంజూరుకీ కృషి చేసిన జాతీయ కమిషన్ సభ్యుడు జాటోత్.హుస్సేన్ నాయక్ గారిని బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ కొత్తగూడ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఏజెన్సీ మండలం అయినా కొత్తగూడ లో కెనరా బ్యాంక్ మంజూరు చేయించినందుకు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.లి ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్ మాట్లాడుతు కొత్తగూడ మండలంలో ఒకటే బ్యాంక్ ఉండటం వల్ల బ్యాంక్ సౌకర్యం సకాలంలో అందకపోవడం తో ప్రజలు అనేక ఇబ్బంది పడుతున్నారని ఈ విషయం పై గతంలో జాతీయ %ు% కమిషన్ సభ్యులు జాటోత్.హుస్సేన్ నాయక్ గారిని మండల ప్రక్షాన బీజేపీ పార్టీ నాయకులు విన్నవించగా సానుకూలంగా స్పందించిన హుస్సేన్ నాయక్ గారు బ్యాంక్ ఉన్నత అధికారులతో మాట్లాడి కొత్తగూడ మండల ప్రజల చిరకాల కోరిక బ్యాంక్ ను మంజూరు చేయించినందుకు కొత్తగూడ మండల ప్రజల పక్షాన, భారతీయ జనతా పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమం లో గూడూరు మాజీ ఎంపీపీ చెల్పూరి. వెంకన్న,గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్.రాంబాబు నాయక్,బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి. మురళి, ప్రధాన కార్యదర్శి వజ్జ. రవి, మండల ఉపాధ్యక్షుడు కొట్టె శ్రీను, సీనియర్ నాయకులు సిరబోయిన., యాకయ్య, దండు ప్రవీణ్,పెనుక రామయ్య, బోడ. సుమన్,బాధవత్ లక్ష్మణ్,చిలుకల కుమార్,పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు





**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 10 (అక్షరం న్యూస్)**

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూరులోని ఉన్నతి ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన వేడుకల్లో మానకొండూర్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బుర్ర శ్రీకాంత్ గౌడ్ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కవ్వంపల్లి యువసేన సభ్యులు రక్తదానం చేయగా కవ్వంపల్లిపై ఉన్న అభిమానానికి ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ అనూరాధ సంతోషం వ్యక్తం చేస్తూ యువసేన సభ్యులను అభినందించారు.

## నల్లమల పుల్లయ్య ని పరామర్శించిన.. తల్లాడ మండల సిపిఎం నాయకులు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు నల్లమల పుల్లయ్య ఇటీవల అనారోగ్యానికి గురైన విషయాన్ని తెలుసుకున్న సిపిఎం తల్లాడ మండల నాయకులు ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు.పరామర్శించిన వారిలో సిపిఎం డివిజన్ సత్తుపల్లి కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి అయినాల రామలింగేశ్వరరావు నల్లమౌతు మోహన్ రావు పులి కృష్ణయ్య కళ్యాణపు కృష్ణయ్య రాజబోయన సైదులు చల్లా నాగేశ్వరరావు షేక్ నన్నేసాహెబ్ పేరసాని వెంకటయ్య అనుమోలు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ సారాధ్యంలోనే దేశ అభివృద్ధి



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ జూన్ 10 (అక్షరం న్యూస్)**

కొత్త గూడ మండలం లోని దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారి సారాధ్యంలోనే దేశ అభివృద్ధి సాధ్యం అవుతుందని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్. స్వరూప అన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి. మురళి అధ్యక్షతన కొత్తగూడ మండల కేంద్రం లో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన గుగులోత్. స్వరూప మాట్లాడుతు నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల పాలనలో అవినీతి లేకుండా,శాంతి భద్రతకు భంగం కలగకుండా సుపరిపాలన అందిస్తున్నారని, ఉగ్రవాదాన్ని అణచి వేస్తూ, దేశ అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. రాష్ట్రం లో ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని. ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని రాబోయే రోజుల్లో రాష్ట్రం లో బీజేపీ పార్టీ అధికారం లోకి వచ్చి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు బోనాల ప్రవీణ్ చారి, వజ్జ. రవి, మండల ఉపాధ్యక్షులు కొట్టె శ్రీను, బుర్కా సారంగపాణి,మండల కోశాధికారి తుపాకుల పరుశు రాం, సీనియర్ నాయకులు గుగులోత్ స్వామి నాయక్, బానోత్ హరిలాల్ నాయక్, దండు ప్రవీణ్, గంగాపురం బిక్షపతి,సిరబోయిన యాకయ్య,పెనుక రామయ్య, ఇద్ధం నర్సయ్య,బాధవత్ లక్ష్మణ్,రామయ్య,బోడ. సుమన్ నాయక్,బాధవత్ అనిల్, మామడి యాకయ్య,కుమార్ మురళి, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10( అక్షరంన్యూస్)**

సత్తుపల్లి: నటసింహం పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా పట్టణం లో బస్టాండ్ రింగ్ సెంటర్ నందు నందమూరి యువసేన అధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల, పట్టణ నందమూరి అభిమానులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో భాయిజమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

### ..ప్రపంచ నేత్ర దినోత్సవం సందర్భంగా



**బెల్లంపల్లి,జూన్ 10 ( అక్షరం న్యూస్)**

బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ నేత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు బోయినిపల్లి సంతోష్ ల సహకారం తో గర్భిణులకు బాలింతలకు,డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు . ఈ సందర్భంగా ఆస్పత్రిలోని,గర్భిణీలు,బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది,సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని ఉపయోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవాట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సేవేలక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు రాజేశ్వరి,జేరిపోతుల చంద్రకళ సేవకులు పోతరాజుల తిరుపతి కడపాక మహేందర్ కోదాడ మల్లేష్ ఎస్.కె పర్వీన్, ఎస్ డి షాహిన్ ఆరుట్ల మౌనిక మరియుదాతలు ,తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### ..సిఐటియు బెల్లంపల్లి మండల కన్వీనర్ చల్లూరి దేవదాస్



**బెల్లంపల్లి, జూన్ 10( అక్షరం న్యూస్)**

కార్మిక వర్గ ప్రయోజనాలకు నష్టం కలిగించే లేబర్ కోడ్ల రద్దుకే జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ చల్లూరు దేవదాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బెల్లంపల్లి సిఐటియు కార్యాలయంలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన నిర్వహించే సార్వత్రిక సమ్మెను అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అబ్బోజు రమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా జులై 9న సర్వత్రిక సమ్మెను కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అదేవిధంగా జూన్ 17న మంచిర్యాలలో జరిగే స్టడీ సర్కిల్ కు అందరు హాజరు కావాలని కోరారు. ఈ యొక్క సమావేశానికి అరన్వాడి జిల్లా అధ్యక్షురాలు భానుమతి, ఎం.పద్మ, అనురాధ, గోలి రాజేశ్వరి,స్వాతి, ఎస్ కె యాకూబ్,పి సుమన్,నారాయణ,ఓ. రవీందర్, విశ్వనాథ్,అనిల్, రాహుల్, కిషోర్ ,వినోద్ పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బి.జె.పి కార్యశాల కార్యక్రమం.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జూన్ 10, అక్షరం న్యూస్.**

బి.జె.పి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సుల్తానాబాద్ పట్టణం లో కొన్ని కార్యక్రమాలు చేపడుతున్నట్లు సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు, బి.జె.పి. కార్యశాల కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందనీ, పర్యావరణ, పరిరక్షణ, యోగా, స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడం వంటి పలు అంశాలపై వచ్చే 70 రోజుల కార్యక్రమాల ప్రణాళికను గురించి పార్టీ కార్యకర్తల సమక్షములో చర్చించినట్లు వివరించారు.ఈ కార్యక్రమములో బిజెపి జిల్లా నాయకులు సౌదరి మహేందర్ యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్ గారు, కోట నాగేశ్వర్, మండల నాయకులు కొల్లూరి సంతోష్, ఇగురం రామస్వామి, భాగ్యలక్ష్మి, దాసరి వెంకటేష్, సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శులు గుడ్ల వెంకటేష్, గజభింకర్ పవన్, ఉపాధ్యక్షులు బుసారపు సంపత్, ఎలవేని తిరుపతి, కందునూరి కుమార్, బి.జే.వై.ఏమ్. నాయకులు బుర్ర సతీష్ గౌడ్, వల్స సాయి కిరణ్, రామిడి రవీందర్, కనుకుంట్ల జోగేందర్, ఓ బి.సి నాయకులు శ్రీగిరి సుధాకర్, పోచంపల్లి ఈశ్వర్, దేశెట్టి సాయి, కొట్టే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ కాలేజీ వద్ద స్కూటీని ఢీ కొట్టిన లారీ

## - తృటిలో తప్పిన ప్రమాదం




**పెద్దపల్లి టౌన్ జూన్ 10 అక్షరం న్యూస్**

ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థినిలు గాయపడిన సంఘటన పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది మంగళవారం పెద్దపల్లికి చెందిన ట్రినిటీ ఇంజనీరింగ్ విద్యార్థిని ఓమసియా భోజన్నపేటకు చెందిన విద్యార్థిని అక్షయ స్కూటీపై ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్తుండగా లారీ ఢీకొట్టింది ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థినిలు గాయపడగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స ప్రారంభించారు పలువురు వాహన దారులు ఈ ఘటనపై స్పందిస్తూ నిత్యం వందలాది వాహనాలు ఈ రోడ్ నుండి రాకపోకలు కొనసాగుతాయని ఈరుకు వంతెన కావడం మూల మలుపు ప్రక్కకే కాలువ ఉండడం వాళ్ళ ఇబ్బందులు ఎదురుకోటుంన్నామని భారీ వాహనాలు మూల మలుపు వద్ద ఎదురుగా వాహనం వస్తే మలుపు తిరిగే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని వాహదారులు కోరారు

# సాగు పద్ధతులపై రైతులకు అవగాహన

## ... వ్యవసాయ శాస్త్రవేత్త సిద్ది శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి అలివేణి




**పెద్దపల్లి రూరల్ జూన్ 10 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాంపల్లి రైతు వేదికలు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు- అన్నదాతల అవగాహన మరియు వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం కూనారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ సిద్ది ఆధ్వర్యంలో జరిగింది.

ఇందులో భాగంగా సమతుల ఎరువులు పురుగుమందుల వాడకంపై అవగాహన కల్పిస్తూ ముఖ్యంగా యూరియా వాడకం తగ్గించాలని తెల్పనైనది అవసరం మేరకే పురుగుమందులు వాడాలని తెలిపారు తప్పకుండా విత్తనాలు ఎరువులు పురుగుమందులు కొనేటప్పుడు రసీదులు తీసుకోవాలని రైతులకు తెలియజేయునైనది సాగునీటిని కూడా తక్కువగా వాడాలని మరియు పంట మార్పిడి పద్ధతుల వల్ల ఎక్కువ లాభాలు ఉంటాయని సుస్థిరాదాయాన్ని పొందవచ్చునని శాస్త్రవేత్త తెలిపారు మరియు ఉద్యానవనాధికారి శ్రీ మహేష్ గారు మాట్లాడుతూ పామాయిల్ పంటపై రైతులందరూ దృష్టి సారించాలని తెలిపారు మరియు ఉద్యానవన సాగుకు అవసరమైన పరికరాలు బిందు సేద్యం సబ్సిడీలు ఉన్నాయని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ తప్పకుండా రైతులు పంట నమోదు కార్యక్రమాలు మరియు రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రీ చేయించుకోగలరని తెలిపారు. మంచి విత్తనాల ఎంపిక విత్తన శుద్ధి మరియు రసాయనిక ఎరువుల, పురుగు మందులు వాడకం పై విపులంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ విస్తీర్ణాధికారి ప్రశాంత్ పాల్గొన్నారు.

# నేడు సీతారామచంద్ర స్వామి దేవాలయం భూముల కౌలుకు వేలం

**పెద్దపల్లి టౌన్ జూన్ 10 అక్షరం న్యూస్**


శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము

సీల్డ్ టెండర్ కం - బహిరంగ వేలం ప్రకటన

పెద్దపల్లి పట్టణంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం ఉదయం 11:30 గంటల కు ఈ దేవాలయానికి సంబంధించిన భూముల కౌలుకు సీల్డ్ కవర్ టెండర్ కం వేలంపాట నిర్వహిస్తున్నట్టు ఆలయ కార్యనిర్వణ అధికారి ముద్దుసాని శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి పట్టణ శివార్లో సర్వే నంబర్ 934లో 11 ఎకరాల 24 గంటలు సాగుభూమికి గాను సంవత్సర కాలానికి కౌలు కోసం 50 వేల రూపాయల ధారావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆయన సూచించారు. అలాగే సర్వే నంబర్ 965 లో రెండు ఎకరల 27 గుంటలు సాగు భూమి కోసం పదివేల ధారవత్తు, బంధం పల్లి గ్రామ శివారులో 183 సర్వే నెంబర్లు రెండెకరాల 16 గుంటల సాగు భూమి కసం సంవత్సర కాలానికి కౌలు కోసం ఆసక్తి కలిగిన రైతులు పదివేల రూపాయలు ధారావతు చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

# నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల కాలంలో ఎన్నో అద్భుతాలు క్రాంతి

**ఓదెల/ పెద్దపల్లి జూన్10(అక్షరం న్యూస్)**

భారత ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు గడుస్తున్న నరేంద్ర మోడీ పాలనలో దేశంలో ఎన్నో అద్భుతాలు జరిగాయని అనేక రంగాల్లో శాశ్వత పరిష్కారాలు ఏర్పడ్డాయని జిల్లా మాజీ అధికార ప్రతినిధి అక్కపల్లి క్రాంతి అన్నారు ఈ సందర్భంగా

ఓదెల మండల కేంద్రంలో మండల కన్వీనర్లు కో కన్వీనర్లు తీర్థాల కుమార్ దాత రాకేష్ పటేల్ కరెంగుల నవీన్ అనిల్ రావు ల. ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి జాతీయ రాష్ట్ర పార్టీల పిలుపుమేరకు జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి ఆదేశాలతో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మరియు నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలోని భ్రమరాంబ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో బద్ది పోచమ్మ ఆలయం వద్ద మొక్కలు నాటడం మొక్కలు నాటారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా మాజీ అధికార ప్రతినిధి అక్కపల్లి క్రాంతి పాల్గొన్నారు ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ

దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తూ బిజెపి ప్రభుత్వం ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుందాని 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలలో ఎన్నో అద్భుతాలు విదేశాల మధ్య ఎన్నో అభివృద్ధి ఒప్పందాలు జరిగాయని ఇందులో భాగంగా పెద్ద నోట్ల రద్దు గాని ఆర్టికల్ 370 గాని ట్రిపుల్ తలాక్ కానీయండి భారతీయ సంస్కృతికి మూలమైనటువంటి 100 కోట్ల మంది హిందువుల ఆరాధ్య దైవం అయోధ్య రామ మందిరం నిర్మించి హిందువుల చిరకాల స్వప్నం నెరవేర్చాలని అధికారంలోకి రాగానే దేశంలో ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ఉండాలని జన్ధన్ ఖాతా పేరుతో ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ఇప్పించారని దేశంలోని మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడం కోసం ప్రతి ఇంటికి మరుగుదొడ్లు ను ఇచ్చినటువంటి ఘనత కేవలం దేశ ప్రధాని నరేంద్ర మోడీదే అని అన్నారు అలాగే ప్రధానమంత్రి ఉజ్వల యోజన మరియు రేషన్ బియ్యం రైతులకు ఎరువులపై సబ్సిడీ మరియు పీఎం కిసాన్ వంటి పథకాలను ప్రవేశపెట్టి రైతును రాజుగా చూడాలన్న ఆకాంక్షతో ఈరోజు నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తుందని ప్రపంచ దేశాలు అభివృద్ధి చెందుతున్న భారతదేశాన్ని చూస్తూ నివ్వరబోతున్నాయని దేశాన్ని ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిన ఘనత కేవలం బిజెపి పార్టీలోని నరేంద్ర మోడీ పాలనలో జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన తెలంగాణ గడ్డపై కూడా కాషాయ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి పోలూరి పృథ్వీరాజ్ బిజెపి సీనియర్ నాయకులు ఆది సతీష్ రామినేని రాజేంద్రప్రసాద్ తుడి రాజేందర్ లింగాల గోపాల్ రెడ్డి భూషణ వేణి సత్యనారాయణ బిక్షపతి చర్లపల్లి రాజు ఖ్యాతం సాయి మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.





# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మృతుడి ధ్రువీకరణ పత్రం అందజేత



**సుల్తానాబాద్ (పెద్దపల్లి జిల్లా), జూన్ 10, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన పెగడ లక్ష్మి నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి ఆశయం మేరకు, కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిమ మెడికల్ కాలేజీ కరీంనగర్ వారికి శరీర దానం చేపట్టడంతో మంగళవారం ప్రతిమ కళాశాల ప్రొఫెసర్, హెడ్ వైస్ ప్రిన్సిపాల్, సి కిషన్ రెడ్డి, అనాటమీ ఇన్చార్జి డాక్టర్ ఎన్ ప్రణయ్ కుమార్ ల చేతుల మీదుగా కుటుంబ సభ్యులైనా పెగడ చందు కు మృతుడి మరణ, ధ్రువీకరణ దేహ దాన అంగీకార పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ మరణించిన అనంతరం మృతదేహాన్ని దహనం, ఖననం చేయడం ద్వారా మట్టిలో వృధాగా కలవకుండా సమాజ హితంతో పాటు వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను అభినందిస్తూ, దేహ దానాన్ని అందించడం గొప్ప ఆశయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, తమ్మనవేని సతీష్ కుమార్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి

## జిల్లాల ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి

**పెద్దపల్లి టౌన్ జూన్ 10 అక్షరం న్యూస్**




పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5 వ మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఈనెల ఏప్రిల్ 25,26,27 తేదీల్లో ఖమ్మం జిల్లాలో జరుగుతున్నాయి అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8000 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయన్నారు మరియు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు అద్దె భవనాలలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అరకుర ఇబ్బందులతో చదువులను అనుసరిస్తున్నారని రాష్ట్రానికి ఇప్పటివరకు కూడా ఒక విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అని వారు అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని వారు అన్నారు ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు వదులుకుంటున్నటువంటి సమస్యలపై పాలకవర్గాల అవలంబిస్తున్న విధానాలపై మూడు రోజులపాటు చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యక్రమం రూపకల్పన చేయడానికి ఈ మహాసభలు వేదిక కాబోతున్నాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాజు మణిరత్నం అభిరామ్ నాయకులు హరీష్ వినయ్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# బెస్ట్ అవైలబుల్ స్కూల్లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

## ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**జూన్ -17 సాయంత్రం 5 గంటల లోపు కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి**

**జూన్ -20న లాటరీ పద్ధతిలో విద్యార్థుల ఎంపిక చేయబడును**

**3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి**

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్- 10 అక్షరం న్యూస్**



2025-26 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు జూన్ 6 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.లిమూడవ తరగతిలోలి లంబాడ బాలికలకు ఒకటి, బాలురకు ఒకటి, ఎరుకుల బాలురకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు.లిఐదవ తరగతిలోలి గోండు బాలురకు ఒకటి, 8వ తరగతి లో లంబాడ బాలికలకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందన్నారు.తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 17లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుండి జూన్ 20న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9652118867 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా ఆర్డీవో కృష్ణ వేణి




**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూన్ 10(అక్షరం న్యూస్)**

గంగారం మండలం బావురు గొండ నర్సిగూడెం గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సుల ను మంగళవారం జిల్లా ఆర్డీవో కృష్ణ వేణి సందర్శించి పరిశీలి ంచారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారిం చేందుకు ఈసదస్సులో రైతులు పాల్గొని తమ భూసమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు గతంలో తమ పరిధిలో లేని అనేక సమస్యలకు కోత్త చట్టం లో అనేక మార్గాలు ఉన్నాయ న్నారు సులభంగా క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారించుకోవడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు జరుగుతున్నాయని జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం ముందస్తుగా సమాచారం అందించి సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు ఆర్డీవో వెంట తహశీల్దార్ బి బాలకిషన్ డిప్యూటీ తహశీల్దార్ రవి ఆర్ఐ డి శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్ రవీందర్ జూనియర్ అసిస్టెంట్ దుర్గం రవీందర్ రాధాకృష్ణ నాగేశ్వరరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

..బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట కృష్ణ






**బెల్లంపల్లి, జూన్ 10( అక్షరం న్యూస్)**

బెల్లంపల్లినియోజకవర్గంలోలో బాజపా పార్టీ అభివృద్ధికి నాయకులు పార్టీ శ్రేణులు కృషి చేయాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి పార్టీ వెంకటకృష్ణ సూచించారు. మంగళవారం నాడు బెల్లంపల్లి మండలంలోనీ చంద్రవెల్లి గ్రామపంచాయితిలో మండలాధ్యక్షులు గజెల్లి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట కృష్ణ హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోదీ 11 సంవత్సరాల సుపరిపాలన,యోగ దినోత్సవం,పర్యావరణ పరిరక్షణ,ఎమర్జెన్సీ కి సంబంధించి రానున్న రోజుల్లో చేయాల్సిన కార్యక్రమాల గురించి మండలంలొ నాయకులకు,కార్యకర్తలకు వివరించారు.రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం అర్హులైన వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని లేని యెడల భారతీయజన తాపార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అనంతరంమండల అధ్యక్షులు గజెల్లి రాజ్ కుమార్ అధ్యక్షతన నూతన మండల కమిటీ ప్రకటించడం జరిగింది.నూతన మండల కమిటీ సభ్యులకు జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట క్రిష్ణ నియామక పత్రాలు అందించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారు పార్టీ బలోపేతం గురించి కృషి చెయ్యాలనిసూచించారు.నూతనంగా భాజపా బెల్లంపల్లి మండల కమిటీ సభ్యులుగా ఎంపికైన వారిలో ప్రధానకార్యదర్శులుముత్తేరాములు,గాదర్లనగేష్ల,ఉపాధ్యక్షులుగా నస్పూరి లక్ష్మణ్,గజెల్లి రఘు,కాశిపాక గంగారాం,చంద్రగిరి జ్యోతి లుగా, కార్యదర్శులుగా పొట్లాంసిరి◌ాయి,గాన్ల రాజేష్,కొప్పుల ఈశ్వర్,కసిపాక సాహితి, కోశాధికారిగాపిరిసింగుల మల్లేష్,మండల కార్యవర్గ సభ్యులను నియమించారు

# సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

**టిపిసిసి జనరల్ సెక్రెటరీగా నియమితులైన...**

**సందర్భంగా హర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన..**

**తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 /తల్లాడ (అక్షరంన్యూస్)**

సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్కి ప్రత్యేకమైన ధన్య వాదాలు. సత్తుపల్లి నియోజకవ ర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి అవసరాలను తీరుస్తూ సమాజ సేవ ధ్యేయంగా పనిచేస్తున్న శాసనసభ్యులు రాగమయి కి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇలాంటి పదవులు ఇవ్వడం పట్ల ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ తెలియజేస్తూ మరొకసారి సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ టిపిసిసి జనంల్ సెక్రెటరీగా నియమితులైన వారికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దగ్గుల రఘుపతి రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దివెల కృష్ణయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కటిక కిరణ్ కుమార్, అడపా అనిల్ చౌదరి, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు వారాల అజయ్, ఎర్రి కృష్ణారావు భూక్యా అంజయ్య, మండల యువజన నాయకులుగుజ్జర్లపూడి చింటూ, బుజ్జిబాబు, ఎక్కిరాల నాగేశ్వరరావు, పాపారావు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల ఇంచార్జ్ ఎస్.కె జమాల్, తదితరులు ఎమ్మెల్యే కి వారు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఖమ్మం జిల్లాలో మతికేపల్లి మార్కెట్ యార్డు ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్...

**మంత్రి తుమ్మల చొరవతో చింతకాని,**

**ముదిగొండ మండలాలతో కలిపి మతికేపల్లి మార్కెట్ యార్డు ఏర్పాటు...**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 (అక్షరంన్యూస్)**



వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో మతికేపల్లి మార్కెట్ యార్డును ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఖమ్మం జిల్లాలోని ఖమ్మం మరియు నేలకొండపల్లి మార్కెట్ యార్డుల విభజన ద్వారా చింతకాని మరియు ముదిగొండ మండలాలతో మతికేపల్లి మార్కెట్ యార్డును ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో మార్కెట్ యార్డు సదుపాయం లేనందువలన, మొక్కజొన్న, పత్తి మరియు ఇతర పంటలను రైతులు ప్రైవేట్ దళారులకు అమ్ముకునేవారని కాని ఇప్పుడు మతికేపల్లి మార్కెట్ యార్డును ఏర్పాటు చేయడం ద్వారా రైతులు తమ పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో మార్కెట్ యార్డు ఏర్పాటు చేస్తే ఖమ్మం మరియు నేలకొండపల్లికి పోయే అవసరం తప్పుతుందని, దూరం తగ్గిపోవడం వలన రైతులు తమ ఉత్పత్తులు అమ్ముకోవడానికి దళారుల వద్దకు వెళ్లడం తగ్గడమే కాకుండా రవాణా ఖర్చులు కూడా తప్పుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా మార్కెట్ యార్డు లో రైతులకు కావాల్సిన అన్ని మౌళిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ మార్కెట్ యార్డు ఏర్పాటు ద్వారా మొక్క జొన్న, పత్తి రైతులు గరిష్ట మద్దతు ధర (ఎం ఎస్ పి) కు అమ్ముకునే వీలు కలగడంతో పాటు, రైతులు మంచి ఆదాయం పొందే అవకాశం కలుగుతుందని మంత్రిగారు అభిప్రాయపడ్డారు.

# గీతాంజలి కేంబ్రిడ్జి పబ్లిక్ స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో నూతన విద్యా శిఖరం .**

**విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు సూచించారు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 10 జూన్/ అక్షరం న్యూస్:**






గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో గీతాంజలి పబ్లిక్ స్కూల్ అత్యాధునిక హంగులతో,
కేం బ్రిడ్జి సిలబస్ తో కూడిన పాఠశాలను ఏర్పాటు చేయగ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం ఎం.ఎల్.ఎ కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో ఇంటర్నేషనల్ , (ఐజిసిఎస్ఈ) కేం బ్రిడ్జ్ సెలబస్ తో ప్రారంభించడం భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతం ప్రజలు చేసుకున్న పుణ్యమని అన్నారు. ఇంత మంచి ఇంటర్నేషనల్ హంగులతో కూడినటువంటి పాఠశాలను ప్రారంభించిన గీతాంజలి స్కూల్ ఆఫ్ చైర్మన్, డైరెక్టర్స్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.గీతాంజలి పబ్లిక్ స్కూల్ ప్రారంభంతో భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో నాణ్యతతో కూడిన విద్యా సౌకర్యాలు ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన అవసరం లేకుండా నాణ్యత తో కూడిన విద్య తమకందుబాటులో ఉండడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమని పేర్కొన్నారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా మాట్లాడుతూ సకలహంగులతో కూడిన ఇంటర్నేషనల్ స్కూల్ భద్రాద్రి కొత్తగూడెం రావడం ఇదే మొదటిది అని ఏసీ గదులు, ఏసి బస్సులతో, డిజిటల్ బోర్డులతోఇంత మంచి స్కూల్ రావడానికి సహకరించిన సిపిఐ ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు చొరవతో నాణ్యతతో కూడిన విద్య విద్యార్థులకు అందుతుందని ఇంత మంచి ఆలోచన చేసిన గీతాంజలి గ్రూప్ ఆఫ్ చైర్మన్స్ వేములపల్లి సుబ్బారావు , డైరెక్టర్స్, ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యా వ్యాపారంగా కొనసాగుతుందని విద్యను వ్యాపారం చేయకుండా విద్యను ఒక సేవ దృక్పథంతో భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించాలనే ఉద్దేశంతో ఇంటర్నేషనల్, కేంమ్ బ్రిడ్జి సిలబస్ తో , గీతాంజలి పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలలోని సౌకర్యాలను చూసి ఎంతో సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీలపై గ్రామాల్లో ప్రశ్నించండి

**- సంకల్ప సాకార యోజన జిల్లా ఇంచార్జి గుజ్జ శ్రీనివాస్**

**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 10 (అక్షరం న్యూస్)**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై గ్రామాల్లో ఎల్లప్పుడూ ప్రశ్నిస్తూనే ఉండాలని బీజేపీ సీనియర్ నాయకులు,11 ఏళ్ల మోదీ పాలన సంకల్ప సాకార యోజన జిల్లా ఇంచార్జి గుజ్జ శ్రీనివాస్ సూచించారు.కొత్తపల్లి గ్రామంలో మంగళవారం బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ నేత్రుత్వం లో భారత ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని అన్నారు.కాశ్మీర్ లో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతీకారం గా చర్యలతో ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం సత్తా ను చాటామని పేర్కొన్నారు.11 ఏళ్ల కాలంలో మోదీ ప్రభుత్వం చేసిన గణమైన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ప్రభుత్వ పథకాల మంజూరులో
కాంగ్రెస్ నాయకులు వివక్ష త చూపుతున్నారని మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు విషయంలో చిత్తశుద్ధతో పనిచేయాలను డిమాండ్ చేసారు.ప్రతీ కార్యకర్త పార్టీ కార్యక్రమాలకు హాజరై పార్టీ ని పటిష్టం చేసేందుకు కృషి చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మాజీ జడ్పటీసి ఎడ్ల జోగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిన్నెర అనిల్, వివిధ మోర్చా అధ్యక్షులు, జిల్లా భాద్యులు, బూత్ కమిటీ కార్యవర్గం తదితరులు సమావేశం లో పాల్గొన్నారు.

# వైరా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్ష పదవి ఆర్యవైశ్యులకు కేటాయించాలి..

**-ఆర్యవైశ్య సంఘం నాయకులు**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని ఆర్యవైశ్యులకే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కు కల్వ సుజాత అభిమాన సంఘం రాష్ట్ర నాయకులు గ్రంధి ప్రమాణ కుమార్ మిట్టపల్లి రాఘవరావు ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. వైరా పట్టణంలో గతంలో అధ్యక్ష పదవిని కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశు ్యలకే కేటాయించిందని ఆ ఆనవాయితీని కూడా కొనసాగించాలని మెజార్టీ కమ్యూనిటీ వర్గమైన మాకు అధ్యక్ష పదవి ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఎంతో మంది కార్యకర్తలు ఇప్పటికి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని మెజార్టీ కుటుంబాలు కూడా కాంగ్రెస్ పార్టీ బాటలోనే నడుస్తోందని ఈ సందర్భంగా వారు విన్నవించారు. కావున జిల్లా అధ్యక్షులు మా విన్నపాన్ని మన్నించి అధ్యక్ష పదవిని ఆర్యవైశ్యులకే కేటాయించే విధంగా పెద్ద మనసుతో ఆలోచించే నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో సీనియర్
కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగేశ్వరరావు (నాగి) మిట్టపల్లి శ్రీనివాసరావు అను మోలు భాస్కరరావు రాయల నాగేశ్వరరావు తాటికొండ రాము యూత్ సభ్యులు జీవివి రవికుమార్ మైలవరపు శ్రీనివాసరావు కొణతం రాజా కొణతం శ్రీనివాస్ బండారి కృష్ణారావు తాటిపల్లి శ్రీనివాస్ తదితరులు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

# ఎఫ్. ఎల్. ఎన్ కార్యక్రమాన్ని సందర్శించిన అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్.

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జూన్ 10, అక్షరం న్యూస్.**



మండల స్థాయి ఒక రోజు ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి శిక్షణా కార్యక్రమాన్ని అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పి.ఎమ్ షేక్ సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము మండల స్థాయిలోని ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యయులతో గర్రెపల్లి హై స్కూల్ లో మండల వి ద్యాధికారి ఏ.రాజయ్య సమావేశము ఏర్పాటు చేసి ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి కార్యక్రమము గురించి, బేస్ లైన్ టెస్ట్, మిడ్ లైన్ టెస్ట్. ఎండ్ లైన్ టెస్ట్ గురించి వివరించారు. ఈ సంవత్సరము ఉచిత పాఠ్య పుస్తకాలు,యూనిఫాం, ఉచిత నోట్ బుక్స్ పాఠశాలల భౌతిక వసతులతో పాటు, నాణ్యమైన విద్యను అందిచాలని సూచించారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం.వి.కవిత అకాడమిక్ స్టాండెడ్,వన మహోత్సవం ముఖ్యంగా ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రామ్ పై, లెర్నింగ్ ఔట్ కమ్స్, వన మహోత్సవం,అకాడమిక్ స్టాండెడ్, టీచింగ్ డైరీ, టీచర్ హ్యాండ్ బుక్,టీ ఎల్ ఎమ్ గురించి, పిల్లల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు, ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కని బోధన చేయాలని వివరించారు.ఈ కార్యక్రమములో మండల ఆర్ పి లు పాల్గొన్నారు

# యాస చూసి నవ్వుతున్నారు..



పల్లెటూరి అమ్మాయిని. చాలా కష్టపడి ఉద్యోగంలో చేరా. కాస్త నా యాస భిన్నంగా ఉంటుంది. ఏం మాట్లాడినా టీమ్ సభ్యులు నవ్వుతారు. మీటింగ్‌లోనూ అంతే! చెప్పే విషయం వినకుండా నా మాటల మీద జోకులేస్తుంటారు.బృంద సభ్యుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడాలన్నా.. పని సజావుగా సాగాలన్నా మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ తప్పనిసరి. అందుకే రంగమేదైనా ఈ నైపుణ్యం ఉందా అని తప్పక చూస్తారు. పని చేసే చోటే కాదు తెలియని ప్రదేశం.. నలుగురిలో కలవాలన్నా భాషే ప్రధానం కదా! కాబట్టి దాని ప్రాధాన్యం గుర్తించాల్సిందే. మాతృభాషలో పనిచేసే సౌకర్యం వేరే వాటిల్లో ఉండకపోవడం సహజమే. దీంతో తప్పులు దొర్లుతుంటాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వాళ్లు ఇలాంటి ఇబ్బందులు ఎక్కువగా ఎదుర్కొంటారు. పదం, వాక్యం పలకడంలో పొరపాటు చేస్తే ఒక్కోసారి అపార్థాలకూ దారి తీస్తుంది. అదీకాక ఇంగ్లిష్ సరిగా మాట్లాడలేని వారికి ఏమీ తెలియదనే అపోహ చాలామందిలో ఉంటుంది. దీంతో సహోద్యోగులు, క్లయింట్లు కూడా వారిని సీరియస్‌గా తీసుకోరు. పదోన్నతుల విషయంలోనూ వెనకపడిపోతారు. మీ విషయంలో జరుగుతోంది ఇదే! అలాగని కుంగిపోవొద్దు. కాస్త శ్రద్ధపెట్టండి. భాషా నైపుణ్యాలు నేర్చుకోవడం కష్టమేమీ కాదు. కొత్త యాప్ వాడటం, వంట చేయడం, వాహనాలు నడపడం.. ఇవేమీ పుట్టుకతోనే రావు కదా! నెమ్మదిగా నేర్చుకుంటాం. ఇదీ అంతే. కాకపోతే ఎక్కువ సాధన చేయాలి. కొత్తపదాలు తెలుసుకుంటూ, వాటిని ఎలా పలకాలన్నది గమనించుకుంటూ ఉండండి. భయపడుతూ కూర్చోవద్దు. సీరియస్‌గా నేర్చుకోండి. కష్టపడేతత్వానికి దాన్ని వ్యక్తపరిచే భాషానైపుణ్యాలూ తోడైతే విజయం, మీరు కోరుకున్న గుర్తింపు తప్పక దక్కుతాయి.

# తప్పు చేస్తే సారీ చెప్పండి!



అమ్మానాన్నల దగ్గర మాత్రమే సురక్షితం అని భావిస్తారు పిల్లలు. కానీ అలాంటి ప్రదేశమే గొడవలతో గందరగోళంగా మారిపోతే? చిన్ని మనసులు అభద్రతాభావానికి లోనై బంధాలు, విలువల మీద నమ్మకాన్ని కోల్పోతారు.మానసిక రుగ్మతలకు గురయ్యే ప్రమాదమూ ఉందంటున్నారు నిపుణులు...ప్రతి ఇంట్లోనూ ఏదోక సమస్య ఉంటుంది.. అభిప్రాయ భేదాలు, గొడవలూ సహజమే కానీ చిన్నారుల ముందు మీ సమస్యలను సామరస్యంగానే పరిష్కరించుకోవడం నేర్చుకోవాలి. ఈ తీరు పిల్లలు భవిష్యత్తులో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతాయి. ఆవేశంలో ఏం మాట్లాడుతున్నామో చూసుకోకుండా పరుష పదజాలం వాడుతుంటాం. అలాంటి మాటలకి తావివ్వకూడదు.శాంతంగా ఉండటానికి ప్రయత్నిస్తే ఎంతటి కఠినమైన పరిస్థితులు అయినా సామరస్యంగా సద్దుమణుగుతాయి.చిన్నారులు ఏ విషయాన్నైనా చెబితే విని నేర్చుకోరు. మనల్ని చూసే నేర్చుకుంటారు. మీరు కోపంతో మీ భాగస్వామిపై అరవడం వంటివి చేస్తే సారీ చెప్పడానికి వెనకాడొద్దు. ఇది వారికి మీరు బంధాలకి విలువ ఇస్తున్నారనే విషయాన్ని తెలియచెబుతుంది. ఇవన్నీ పిల్లల్ని మానసికంగా, శారీరకంగా దృఢంగా మారుస్తాయి.

# అందానికి..ఆరోగ్యానికి..కొబ్బరి నీళ్లు!



ప్రతిఒక్కరూ ఎంతో ఇష్టంగా తాగే కొబ్బరి నీళ్లలో అనేక పోషకాలున్న విషయం తెలిసిందే. వీటివల్ల ఆహారం త్వరగా జీర్ణమవుతుంది.అలాగే చర్మాన్ని పునరుత్తేజితం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలో– విలువైన ఔషధ గుణాలున్న కొబ్బరి నీళ్ల వల్ల అందం, ఆరోగ్య పరంగా కలిగే వివిధ ప్రయోజనాలేమిటో తెలుసుకుందాం రండి..ఆరోగ్యానికి.. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల రక్తప్రసరణ వ్యవస్థ అదుపులో ఉంటుంది. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. అంతేకాదు.. ఇది శరీరంలోని చక్కెర స్థాయుల్ని కూడా అదుపులో ఉంచుతుంది. అధిక బరువుతో సతమతమవుతున్నారా? అయితే కొబ్బరి నీళ్లను ఆహారంలో భాగం చేసుకోండి. ఎందుకంటే దీనిలో తక్కువ మొత్తంలో కొవ్వులు ఉండటం వల్ల సులభంగా బరువు తగ్గొచ్చు. కొబ్బరి నీళ్లలో ఉండే యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాల వల్ల శరీరంలో వ్యాధినిరోధక శక్తి పెరిగి.. వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే కొబ్బరి నీళ్లలో న్యూట్రియంట్లుబీ రైబోఫ్లేవిన్, థయమిన్, నియాసిన్, పైరిడాక్సిన్ వంటి విటమిన్లు, ఫోలేట్స్ ఎక్కువ మొత్తంలో ఉంటాయి. చాలామందికి ప్రెగ్నెన్సీ సమయంలో ఆహారం త్వరగా జీర్ణం కాకపోవడం, మలబద్ధకం మొదలైన సమస్యలు ఎదురవుతాయి. వీటిని తగ్గించుకోవాలంటే కొబ్బరి నీళ్లు తాగడం మంచిది. మూత్రపిండాల సంబంధిత సమస్యతో బాధపడే వారికి కొబ్బరి నీళ్లు మంచి ఔషధం. ఎందుకంటే దీనిలో ఉండే పొటాషియం, మినరల్స్, మెగ్నీషియం వల్ల ఈ సమస్యలన్నీ తొలగిపోతాయి. కొబ్బరి నీళ్లలో అధిక మొత్తంలో ఉండే పోషకాల వల్ల శరీరానికి అధిక శక్తి అందుతుంది. తక్కువ మొత్తంలో ఉండే సోడియం, చక్కెర, ఎక్కువ మొత్తంలో ఉండే క్లోరైడ్, క్యాల్షియం, పొటాషియం వల్ల శరీరం హైడ్రేట్ అవడమే కాకుండా పునరుత్తేజితం చెందుతుంది. కండరాల తిమ్మిరి సమస్యతో బాధపడే వారు కొబ్బరి నీళ్లు తాగితే ఆ సమస్య నుంచి ఉపశమనం కలుగుతుంది. దీనికి కారణం.. కొబ్బరి నీళ్లలో అధిక మొత్తంలో ఉండే పొటాషియం. రోజూ కొబ్బరి నీళ్లు తాగడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుంది. అలాగే కొబ్బరి నీళ్లలో ఉండే యాంటీఆక్సిడెంట్లు కాళ్లు, చేతుల వాపును తగ్గిస్తాయి.అందానికి.. మొటిమల నివారణకు, యవ్వనంగా కనిపించడానికి కొబ్బరి నీళ్లు చాలా ఉపయోగపడతాయి. కొబ్బరినీళ్లను ముఖంపై నేరుగా అప్లై చేసుకోవాలి. ఇలా ఒక రాత్రంతా ఉంచుకోవాలి. అలాగే చేతులకు, గోళ్లకు రాసుకున్నా మంచి ఫలితం ఉంటుంది. కొబ్బరి నీళ్లు శరీరానికి మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేస్తాయి. నిర్జీవమైన చర్మానికి కొబ్బరి నీళ్ల వల్ల మెరుపు వస్తుంది. శరీరంలోని ప్రతి కణానికి సరైన మోతాదులో ఆక్సిజన్ అవసరం.

# మహిళలూ... ఆర్థిక విజయోస్తు

విజయ దశమి.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ పండగ. ఆర్థికంగా మనం చేస్తున్న తప్పులను సరి దిద్దుకొని, ఉన్నత స్థాయికి చేరేందుకు ఏం చేయాలన్నది తెలుసుకునేందుకు ఇంతకన్నా మంచి తరుణం ఏముంటుంది?అందుకే, ఆర్థికంగా మహిళలు విజయం సాధించేందుకు పాటించాల్సిన సూత్రాలేమిటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి? చూద్దాం.మహిళలకు సహజంగానే అనేక పనుల్లో నైపుణ్యం ఉంటుంది. ఆర్థిక వనరుల నిర్వహణ వారికి కొత్తేమీ కాదు. నిపుణులు, వ్యవస్థాపకులు, గృహిణులు ఎవరైనా సరే.. వారు సంపాదన, ఖర్చు, పొదుపు–పెట్టుబడుల వంటి నిర్ణయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. కొంతమంది ఇప్పటికీ చిన్న చిన్న సందేహాలతో ఆర్థిక నిర్ణయాలు తీసుకునే బాధ్యతను వేరే వారికి అప్పగిస్తుంటారు. ఈ పరిస్థితి రాకుండా మహిళలు తమ ఆర్థిక స్వేచ్ఛను కాపాడుకునేందుకు పాటించాల్సిన తొమ్మిది కీలక అంశాలను ఇక్కడ తెలుసుకుందాం.సరైన దృష్టితో..పెట్టుబడి అంటే రాబడిని పెంచాలి. నష్టాలను తగ్గించాలి. మదుపు చేసినప్పుడు సహనంతో ఎదురుచూడాలి. మార్కెట్ పరిస్థితులను మనం శాసించలేం. కానీ, మార్కెట్లో పెట్టుబడి అవకాశాలను ఎలా వినియోగించుకోవాలి అనేది నేర్చుకోవచ్చు. అందుబాటులో ఉన్న పథకాలను సరైన దృష్టితో చూడాలి. మీ ఆర్థిక స్థితి, సామర్థ్యం, నష్టభయాన్ని భరించే శక్తి, ఆంకాంక్షలకు అనుగుణంగా పెట్టుబడి పథకాలను ఎంచుకోవాలి. కొంతమంది స్నేహితులు, బంధువులు చెప్పిన మాటలు విని తమకు ఏమాత్రం అవగాహన లేని పథకాలను ఎంచుకుంటారు. నష్టపోయి తర్వాత ఆయా పథకాలను నిందిస్తారు. ఇది సరికాదు.భావోద్వేగాలకు దూరంగా..పొదుపు, పెట్టుబడి విషయంలో సరైన అవగాహన ఉన్నప్పుడే ఆర్థికంగా విజయం సాధించగలం. నిర్లక్ష్యంగా మదుపు చేసినప్పుడు ఒక వ్యక్తి ఆర్థిక వినాశనానికి దారి తీస్తుంది.

ముఖ్యంగా మహిళలు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఆర్థిక విజ్ఞానం ప్రతి ఒక్కరికీ అవసరం. స్వల్పకాలంలోనే అధిక రాబడినిస్తామంటూ చెప్పే మోసపూరిత పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దు. ఇది ఎంతో ప్రమాదకరం. ఎవరు ఏమి చెప్పినా, భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవాలి. వాస్తవాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి.నిధిని విస్మరించొద్దు..ఎప్పుడు ఏ అనిశ్చితి మన ముందుకు వస్తుందో చెప్పలేం. అందుకే, అత్యవసర నిధి ఎంతో అవసరం. మీ ఆదాయం, ఖర్చులు, రుణ వాయిదాలు, ఇతర అవసరాలను ఒకసారి లెక్కించుకోండి. అవసరమైనప్పుడు వేగంగా నగదును తీసుకునేందుకు వీలుగా ఈ మొత్తాన్ని పెట్టుబడి పెట్టాలి. స్వల్పకాలిక వ్యవధితో ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో జమ చేయడం మంచిది. మీ పేరుపై ప్రత్యేకంగా పొదుపు ఖాతా ప్రారంభించి, కేవలం అత్యవసర నిధి మాత్రమే అందులో ఉండేలా చూసుకోండి.సాధారణంగా బీమా పాలసీలంటే అన్నీ పురుషులకే అన్నట్లు భావిస్తారు. ఇది పొరపాటు. ఉద్యోగం చేస్తున్నా, గృహిణిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా బీమా పాలసీ ఉండాల్సిందే. ఇది జీవితంలో అస్థిరత నుంచి మిమ్మల్ని కాపాడుతుంది. జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలు రెండూ మీ ఆర్థిక ప్రణాళికలో తప్పనిసరిగా ఉండేలా చూసుకోండి. అత్యవసర నిధి ఉంది కదా..

బీమా ఎందుకు అనే ధోరణి సరికాదు. ఈ రెండూ వేర్వేరు అని గుర్తించండి.లక్ష్యాలను నిర్ణయించుకోండి..మీ అత్యవసర నిధి, బీమా అవసరాలు తీరిన తర్వాత.. పెట్టుబడి పెట్టాలనుకుంటున్న మిగులు మొత్తం ఎంతన్నది చూసుకోవాలి. అప్పుడే సరైన పథకాల్లో మదుపు చేయగలరు. ఈక్విటీల్లో దీర్ఘకాలం కోసం పెట్టుబడి పెట్టాలి. ఇందులోనూ స్మాల్, మిడ్, లార్జ్ క్యాప్ వంటి షేర్లను ఎంచుకోవచ్చు. నేరుగా షేర్లలో మదుపు చేసినప్పుడు నష్టాలు వచ్చే అవకాశాలు ఎక్కువ. కాబట్టి, ప్రత్యామ్నాయంగా ఈక్విటీ డైవర్సిఫైడ్ మ్యూచువల్ ఫండ్లను పరిశీలించాలి. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు, స్థిర ఆదాయాన్నిచ్చే పథకాలనూ ఎంచుకోవాలి. స్వల్పకాలం కోసం బ్యాంకుల్లో రికరింగ్ డిపాజిట్లను ఎంచుకోవడం మంచిది.మిశ్రమ పథకాల్లో...మొత్తం పెట్టుబడిని ఒకే పథకానికి కేటాయించడం చాలామంది చేసే పొరపాటు. కేవలం బంగారం మాత్రమే కొంటాం అనుకుంటారు కొందరు.

# చిన్నారుల దుస్తులు కొనేముందు..!

దుస్తుల నుంచి ఆడుకునే బొమ్మల వరకూ పిల్లలకు సంబంధించిన ప్రతిదానిలోనూ రసాయనాల జాడ కనిపిస్తోంది. ఈతరం అమ్మల్ని ఇది కంగారు పెట్టే విషయమే!అందుకే సేంద్రియ దుస్తులవైపు మళ్లుతున్నారు. మరవి నిజంగానే రసాయనాల్లేనివేనా? చాలా వస్త్ర సంస్థల ప్యాకేజింగ్‌లపై 'గ్రీన్', 'సస్టెయినబిలిటీ', 'ఎకోఫ్రెండ్లీ' లోగోలు కనిపిస్తుంటాయి. వాళ్లు చెప్పినంత మాత్రాన నమ్మేసి కొనేయకండి. సంస్థ వెబ్‌సైట్‌లోకి వెళ్లి లోతుగా పరిశోధించండి. రుజువు చేసే సర్టిఫికేషన్లు ఏమైనా ఉన్నాయేమో చూశాకే నిర్ణయం తీసుకోండి. దుస్తులు హాని కలిగించనివి అయితే సరిపోదు. వాటిపై వేసిన డై, రంగులు వంటివీ హాని కలిగించకూడదు. వాటి గురించీ తెలుసుకోండి. చూడటానికి బాగున్నాయనీ కొనేయొద్దు. సంస్థ నమ్మకమైనదా కాదా చెక్ చేసుకోవాలి. సామాజిక మాధ్యమాల్లో వాటి గురించి వెతికినా సరిపోతుంది. ప్రొడక్ట్ కొనేముందు దానిపై రివ్యూలను ఓసారి చూసుకోండి. బంధువులు, స్నేహితుల అభిప్రాయాలను తెలుసుకుంటే వారి అనుభవం ఉపయోగపడుతుంది. చిన్నపిల్లలవి చూడటానికి బాగుంటే సరిపోదు. సౌకర్యంగానూ ఉండాలి. అందుకే ఎక్కువమంది ఎంపిక కాటన్ అవుతుంది. అయితే సేంద్రియ దుస్తులకొచ్చేసరికి అవి ఉత్పత్తి తక్కువ. దీంతో సహజంగానే ఖరీదు ఉంటాయి. సర్టిఫికేషన్ ఖర్చులు అదనం. తక్కువ ఖర్చు అనగానే నమ్మేయకండి. చాలావరకూ ఇలాంటి సంస్థలు వస్త్రతయారీ నుంచి దుస్తులు రూపొందే విధానం వరకూ ప్రతి దశ గురించీ వెబ్‌సైట్‌లో ఉంచుతాయి. వాటిని పరిశీలించి కొనడం ఉత్తమం.



# కాఫీ తాగితే ఏమవుతుందో



ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే మన చేతులను ఆక్రమించేది కాఫీ. ఒక కప్పు కాఫీ లేకుండా మీ రోజును ప్రారంభించడం కష్టమని మీరు భావిస్తున్నారా? రోజంతా రిఫ్రెష్‌గా ఉండేందుకు కాఫీ సహాయపడుతుంది. ఇది మైకము మరియు బద్ధకాన్ని ప్రేరేపించినప్పుడు, ఇది మీకు చాలా అవసరమైన పానీయం. కానీ మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, విషయాలు మీకు ఒకే విధంగా ఉండకపోవచ్చు. షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవడానికి అనుసరించాల్సిన అంతులేని పరిమితులు ఉన్నాయి.ఒక కప్పు కాఫీ అన్నింటినీ సరిచేయగలదని తిరస్కరించడం లేదు మరియు ఒక కప్పు కాఫీ బరువు, ఒత్తిడి, అలసట మరియు క్యాన్సర్ అవకాశాలను నిర్వహించడంలో సహాయపడుతుందని మద్దతు ఉంది. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది సురక్షితమేనా? అనేది ప్రశ్న. ఈ కథనాన్ని చదవండి మధుమేహ వ్యాధిగ్రస్తులకు కాఫీ మంచిదా? కాదా? దాని గురించి ఇక్కడ తెలుసుకుందాం.మధుమేహ వ్యాధిగ్రస్తులకు కాఫీ సురక్షితమేనా?మధుమేహ వ్యాధిగ్రస్తులు 'ఏం తినాలి' మరియు 'ఏం తినకూడదు' అనే అంశం చాలా కాలంగా చర్చనీయాంశమైంది. కానీ కాఫీ మరియు టీ వంటి కెఫిన్ పానీయాల విషయానికి వస్తే, మనం తరచుగా హానిని చూడకుండా ఈ సమ్మేళనాల ప్రేమకు లొంగిపోతాము. కానీ మధుమేహం విషయానికి వస్తే, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది, ఇది టైప్ 1 డయాబెటిస్‌కు కారణమవుతుంది లేదా ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించదు, ఇది టైప్ 2 డయాబెటిస్‌కు కారణమవుతుంది. ఇన్సులిన్ ప్రాథమికంగా ప్యాంక్రియాస్ ద్వారా స్రవించే హార్మోన్. ఇది కణాలలోకి చక్కెరను ప్రసరింపజేయడంలో సహాయపడుతుంది, ఇక్కడ అది సమర్థవంతంగా శక్తిగా మార్చబడుతుంది.గుండె వ్యాధి శరీరం తగినంత ఇన్సులిన్ తయారు చేయలేనప్పుడు లేదా సరిగ్గా ఉపయోగించలేనప్పుడు, ఆహారం నుండి గ్రహించిన చక్కెర రక్తంలో పెరుగుతుంది. ఇది అలసట, అధిక మూత్రవిసర్జన మరియు దాహం యొక్క భావాలకు దారితీస్తుంది. అలాగే, దీర్ఘకాలిక మధుమేహం గుండె జబ్బులు, దృష్టి నష్టం మరియు మూత్రపిండాల వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది.

**కాఫీ మీ చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందా?**


సహజంగా చురుకుదనాన్ని మెరుగుపరచడానికి, బరువును నిర్వహించడానికి మరియు మీకు తక్షణ శక్తిని అందించడానికి కాఫీ తగినంత ఆరోగ్యకరమైనది. మధుమేహం విషయానికొస్తే, కాఫీ రక్తంలో చక్కెర పెరుగుదలకు కారణం కాదు. కానీ చక్కెర, పాలతో చేసిన క్రీమ్, ఐస్ క్రీమ్‌లు లేదా క్రీమ్ చీజ్ వంటి సంకలితాలు కాఫీలోని పోషక విలువలను తగ్గిస్తాయి. ఇది చక్కెర స్థాయిలలో అసమతుల్యత మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని కలిగిస్తుంది.అధ్యయనాల ప్రకారం, కాఫీలో అనేక రకాల యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరచడంలో మరియు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. వృద్ధాప్యం మరియు వ్యాధికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తుంది. అయితే, మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, మీరు కాఫీ మరియు ఇతర కెఫిన్ ఆధారిత పానీయాల తీసుకోవడం మితంగా ఉండేలా చూసుకోండి. ఎందుకంటే ఇది రక్తపోటు స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని ప్రభావితం చేస్తుంది.

**పరిశోధనలు ఏం చెబుతున్నాయి**

మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ ప్రభావం గురించి అనేక అధ్యయనాలు ఉన్నాయి. ఒకసారి కాఫీ తాగడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుందని ఒక అధ్యయనం చూపిస్తుంది, అయితే ఇతర పరిశోధనలు చక్కెర మరియు పాలు జోడించకుండా కాఫీ తాగడం వల్ల సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించవచ్చని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ తాగడం యొక్క ప్రభావాన్ని నిర్ధారించడానికి మరింత పరిశోధన అవసరం.

**ముగింపు గమనిక**

నిజానికి, కొన్ని అధ్యయనాల ప్రకారం, కెఫీన్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని మరియు చివరికి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుందని నమ్ముతారు. మార్గదర్శకాల ప్రకారం, మధుమేహం ఉన్న వ్యక్తులు ప్రయోజనాలను పొందేందుకు మరియు సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించడానికి కాఫీని మితంగా తీసుకోవాలి.



## తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కట్ల రంగారావుని సన్మానించిన వైరా నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 /వైరా (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భం గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ల రంగారావుని మర్యాద పూర్వకంగా వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ కలిసి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ సాయి, మోరు శ్రీకాంత్, వేముల శ్రీనాథ్,నితిన్, మనోహర్, నజ్మలి, రంజన్, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణా తరగతులు



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జూన్ 10, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ కే.జీ.బీ.వీ.లో మంగళ వారం రోజు జిల్లా విద్యాధికారి శ్రీమతి మాధవి శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణా తరగతిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "హాస్టళ్లను పరిశుభ్రంగా ఉంచడంలో శానిటేషన్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారనీ,అందుకోసం వారి పనితీరు మెరుగు పరిచేందుకు శిక్షణ ఎంతో అవసరమని అన్నారు.ఈ శిక్షణ ద్వారా వారు మరింత వృత్తిపరంగా సేవలు అందించగలరనీ వివరించారు .ఈ శిక్షణ హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ లో శిక్షణ పొందిన డి. ఆర్. పి లు పాల్గొని, కేజీబీవీలు, మోడల్ స్కూల్ గర్ల్స్, హాస్టల్స్ లో పని చేస్తున్న శానిటేషన్ సిబ్బందికి ప్రామాణిక పద్ధతుల్లో శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో జీసిడివో కవిత , స్పెషల్ ఆఫీసర్ స్వప్న, డి.ఆర్. పి.సంధ్య, రాణి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్‌లో మెగా రక్తదాన శిబిరం విజయవంతం..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10/ వైరా (అక్షరంన్యూస్)

గ్రేస్ సర్వీస్ సొసైటీ, గ్రేస్ విద్యాసంస్థల అధినేత బిషప్ ఎం.జాకోబ్ జన్మదిన సందర్భంగా గ్రేస్ హాస్పిటల్ నందు మంగళవారం మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, గ్రేస్ హాస్పిటల్ ఉద్యోగులు 150 మంది రక్తదానం చేశారు.అనంతరం జన్మదిన కేకును కట్ చేసి బిషప్ జాకబ్ కు శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సామ్యూల్ జోసెఫ్ ,గ్రేస్ హాస్పిటల్ అధినేత డాక్టర్ విక్టోరియా ,ఎలిజబెత్, గ్రేస్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనగామజిల్లా కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శిగా పోరెడ్డి లక్ష్మి



జనగామ జిల్లా / ర ఘు నా థ వ ల్లి /( అక్షరం న్యూస్ ) జూన్ 10 : జనగామ జిల్లాకాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శిగా పోరెడ్డి లక్ష్మి ఎన్నిక కావడం జరిగింది. మం గ ళ వా రం జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన మహిళా కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షు రాలు బడికే ఇందిరా విచ్చేసి మాట్లాడారు.అనంతరం జరిగిన ఎన్నికలో జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పోరెడ్డి లక్ష్మిని నియమిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావు చేతులమీదుగా నియామక పత్రాన్ని లక్ష్మికి అందించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ....తనపై ఎంతో నమ్మకంతో నియామ కానికి సహకరించిన జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరా, వరంగల్ పార్లమెంట్ ఎంపీ కడియం కావ్య ,స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరు ప్రతాప్ రెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంతో పాటు,కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# టిబి వ్యాధిగ్రస్తులకు అండగా ఉందాం..

- టీబీ రహిత సమాజానికి కృషి చేద్దాం..
- ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రత్న మనోహర్, ఆర్ బి ఎస్ కే డాక్టర్ శ్రీనివాసరావు
- నిరుపేదలైన ఐదుగురు టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందజేసిన ప్రభుత్వ వైద్యులు







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోడాక్టర్ రత్నమనోహర్ ఆర్ బి ఎస్ కే డాక్టర్ శ్రీనివాసరావు నిరుపేదలైన ఐదుగురు టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందించారు.

ఈ సందర్భంగా వారు వారికి టీబీ నిర్మూలన కార్యాలయం నుండి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్షయ వ్యాధి అనేది ఎక్కువగా పొగ తాగే వారిలో, పొగాకు ఉత్పత్తులు ఉపయోగించే వారిలో, ఒకే నివాసంలో ఎక్కువమంది ఉండటం వల్ల మరియు సరైన పోషకాహారం తీసుకోకుండా ఉండే వారిలో ఎక్కువగా వస్తుంది. క్షయ వ్యాధి ఉన్నవారు మందుల వాడే సమయంలో సరియైన పోషకాహారం తీసుకోనట్లయితే వారికి తొందరగా వ్యాధి నయం కాదు. సరే అయిన పోషకాహారం తీసుకోవడానికి కొంతమంది యొక్క ఆర్థిక పరిస్థితి అనుకూలించకపోవడం వల్ల వారు పోషకాహారం తీసుకోలేకపోతున్నారు . అందువల్ల వారి కి యొక్క వ్యాధి తొందరగా నయం కాదు అటువంటి నిరుపేదలను గుర్తించి మనసున్న మంచి వారి నుండి పోషకాహారానికి కావలసిన వస్తువులను సేకరించి వారికి అంద చేసినట్లయితే వారు వ్యాధి నుండి తొందరగా కోలుకొని సాధారణ జీవితం గడపటానికి అవకాశం ఉంటుంది కాబట్టి సహృదయం గల దాతలు ఈ యొక్క క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని సరియైన పోషకాహారం అందజేయవలసినదిగా వైద్య సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ భాస్కర్ పెద్ద పుల్లయ్య మరియు టిబి సూపర్వైజర్ సురేష్ ,సంజయ్, కళావతి పాల్గొన్నారు

# వృత్తి హక్కులు నాయి బ్రాహ్మణులకే కేటాయించాలి..

- ప్రత్యేక జీవో జారీ చేయాలి..
- మంత్రి పొన్నం ప్రభాకర్ కు నాయి బ్రాహ్మణుల సంఘం వినతి..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 (అక్షరంన్యూస్)

అనాదిగా నాయి బ్రాహ్మణులు(మంగలి) కులవృత్తినే నమ్ముకుని సమాజానికి మేలుకరంగా పనిచేస్తూ కుటుంబ పోషణతో జీవనం కొనసాగిస్తున్నామని, కొన్ని కార్పొరేట్ శక్తులు మా కులవృత్తులను కొల్లగొట్టి మా జీవనోపాధిని దెబ్బతీయాలని చూస్తున్నాయని, నాయి బ్రాహ్మణ కులవృత్తి(మంగలి) నాయి బ్రాహ్మణులకే చెందునట్లుగా ప్రత్యేకమైన జీవో జారీచేసి న్యాయం చేయాలని ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు (మంగలి) తరతరులుగా కులవృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. దేవాలయంలో దేవుడి మేల్కొలుపు, సన్నాయి మేళముతో, పెళ్లి శుభకార్యాల్లో మైలపోలు, పుట్టువెంట్రుకలు, కర్మలు, కేశఖండన ఇలా ప్రతి ఒక్కరికి శుద్ధి, శుభ్రదతతో హెయిర్ కటింగ్, షేవింగ్స్ తో అందంగా తయారు చేస్తున్నామన్నారు. ఈ జీవన ప్రయాణంలో ఎన్ని కష్టాలు, అవమానాలొచ్చిన అదేవృత్తిని నమ్ముకొని, కొన్ని వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నామన్నారు. పిల్లల చదువులు, కుటుంబ పోషణ కష్టమౌతున్న ఈ తరుణంలో ప్రభుత్వాలు కులవృత్తులు కాపాడుతాం అంటూనే మరో వైపు ఇతర కులస్తులకు మా మంగళ కులవృత్తి ఐనా సెలూన్ షాప్స్ పెట్టుకొనుటకు ట్రేడ్ లైసెన్స్ ఇవ్వడం వలన పెద్ద షాపులు ఏర్పాటు చేసి మా జీవనోపాధి ని కొల్లగొడుతున్నారు. వెంటనే కార్పొరేట్ షాప్స్ తొలగించి మాకు న్యాయం చేయాల న్నారు. నాయి బ్రాహ్మణులు పెట్టుబడులు పెట్టుకోలేక చాలా దుర్భరమైన జీవితం కొనసాగిస్తున్నారన్నారు. షాపుల కిరాయిలు కట్టుకోలేక, కుటుంబ పోషణ చేయలేక మాకు చావే శరణ్యం అనే స్థితి లో ఉన్నా మన్నారు. ప్రభుత్వాలు, అధికారులు, చదువు కున్న విద్యావంతులు, మేధావులు సకల జనులకు మా మంగళ కులవృత్తితో మీకు సేవ చేస్తూ జీవిస్తున్నాం. మా కులవృత్తిని మాకే చెందే విదంగా పేటెంట్ హక్కు కల్పించి వేల కుటుంబాలను కాపాడాలని కోరారు. నాయి బ్రాహ్మణలు వృత్తి హక్కులు కలిగే విధంగా జీఓ జారీ చేయాలని, కార్పొరేట్ సెలూన్ షాప్స్ తొలిగించాలని, షెడ్యూలు కులాల జాబితాలో చేర్చాలని, ఖమ్మంలో నాయి బ్రాహ్మణ ఆత్మ గౌరవ భవనం కొరకు స్థలం కేటాయించాలని నగర అధ్యక్షులు యలమందల జగదీష్ కోరారు. నగర కమిటీ, సభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 20న నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శుల ప్రమాణ స్వీకారం



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 (అక్షరంన్యూస్)

సుదీర్ఘ కాలం పాటు తిరుమలాయపాలెం మండలంలో ప్రెస్ క్లబ్ ఏర్పడడానికి ఎన్నో అమంత్రాలు, అడ్డంకులు ఏర్పడ్డాయి. సుమారు 20 సంవత్సరాల క్రితం ఒకసారి తిరుమలపాలెం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక అందరి అధికారుల ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగింది. అప్పటి మండల అధ్యక్షులు ఏలూరు ఆనందరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అప్పటినుండి ఇంతవరకు మండలంలో ప్రెస్ క్లబ్ ఎన్నిక జరగలేదు. జూన్ 8న 24 మంది సభ్యులతో అధ్యక్షులుగా పసలాది సత్యనారాయణను ఎన్నుకోగా పప్పుల శ్రీనివాసరావును కార్యదర్శిగా ఎన్నుకున్నారు. పిండిప్రోలు గ్రామంలో కేశవపురం రోడ్డులో నూతనంగా నిర్మించిన అనూష గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జూన్ 20న శుక్రవారం ఉదయం 11: 30 గంటలకు అధ్యక్ష, కార్యదర్శుల ప్రమాణ స్వీకారం నిర్వహించేందుకు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంగళవారం ప్రెస్ క్లబ్ కోర్ కమిటీ అధ్యక్షులు మేకల నాగరాజు అధ్యక్షతనలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక ప్రెస్ క్లబ్ కమిటీ నిర్వహణ కార్యక్రమాలను ప్రస్తావించారు. ప్రమాణ స్వీకారానికి ముఖ్య ఆహ్వానితులుగా పాలేరు శాసనసభ్యులు రాష్ట్ర రెవెన్యూ గృహ, నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు వివిధ పార్టీల ముఖ్య నాయకులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొననున్నారు.

# తల్లాడ టిడిపి మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ పట్టణం లో సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే, బసవతారక కెన్సర్ హాస్పటల్ చెర్మన్, పద్మవిభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, కేక్ కాట్ చేసి,శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ మండల నాయకులు ఈ కార్యక్రమం లో కూచుపూడి. వెంకటేశ్వర రావు, ధూపాటి భద్ర రాజు, సరికొండ. శ్రీనివాసరాజు, కొమ్మినేని. సత్యనారాయణ, మొక్క. క్రిషర్జున్,గొడ్ల. వెంకట రత్నం, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సమస్య సమస్య లాగే ఉంది





### రాష్ట్రంలో బీసీ ఎమ్మెల్యే లేని ఓకే ఒక్క జిల్లా ఖమ్మం తీన్మార్ మల్లన్న

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం : పొడకండి రాంబాబు అధ్యక్షతన ఎంబి గార్డెన్లో పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ బహుజన రాజ్యాధికార సదస్సు నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఖమ్మం భౌతిక పరిస్థితి ఈ ప్రపంచంలో ఎక్కడా లేదని అన్నారు . 60 శాతం గా ఉన్న బీసీలకు నేటి వరకు కూడా శాసనసభకు రాజ్యసభకు వెళ్లకపోవడం అనేది బాధాకరమని . ఇక్కడ ఉన్న అన్ని రాజకీయ పార్టీలు కమ్మరెడ్లు పార్టీలో కావటం వల్ల ఇంత నష్టం జరిగింది అని అన్నారు .. అందుకే బహుజన రాజకీయ ఉద్యమం ఖమ్మం నుంచే ప్రారంభం ఇస్తామని ... 2018 ఎన్నికల్లో ఖమ్మం జిల్లా నుండి ఎమ్మెల్యే , ఎంపీగా గెలిపించుకొని తీరుతామని సవాలు విసిరారు . జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఆది నుండి నేటి వరకు బీసీల రాజ్యంలోనే ప్రజల బతుకులు మారాయని కానీ అగ్రకుల రాజ్యంలో దళిత బహుజన జాతులు ఆత్మగౌరవం లేకుండా బతకాల్సిన పరిస్థితి వచ్చింది అని అన్నారు . అన్ని సమస్యలకు పరిష్కారం బహుజన రాజ్యమే అని చెప్పారు . ఖమ్మం ప్రజలు చైతన్యవంతమైన ప్రజలని బహుజన రాజ్య ఉద్యమం ఇక్కడి నుంచే ప్రారంభం కావాలి అని చెప్పారు . ఈ కార్యక్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు డి రాజారామ్ యాదవ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ , బీసీ టు స్టేట్ ప్రజెంట్ సుంకర శ్రీను , బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఒట్టే జానయ్య యాదవ్ , ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య , బీసీ జేఏసీ నాయకులు పాల్వంచ రామారావు , మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ , ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు లింగన్న బోయిన లక్ష్మణ్ , ఎల్ హెచ్ బి ఎస్ నాయకులు భద్ర నాయక్ , పెళ్లూరి విజయ్ కుమార్ , పి ఆర్ దేవి , టీవీ రాజు , పల్లెపు సోమరాజు తదితరులు పాల్గొన్నారు .

# విద్య,ఉద్యోగాలపై ప్రశ్నించకుండా యువతను మత్తుకు బానిసలు చేస్తున్న పాలకులు..

- మాదకద్రవ్యాల, బెట్టింగ్ యాప్స్ నిర్మూలనకై డి.వై.ఎఫ్.ఐ సమరంలో యువత కదలిరండి..
- డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ పిలుపు
- సమాజ మార్పుకు ఆటంకంగా ఉన్న చెడు వ్యసనాలపై ప్రజలు పోరాడాలి...
- ప్రముఖ డాక్టర్ యలమంచిలి.రవీంద్రనాథ్ పిలుపు...
- సమాజ భాగస్వామ్యంతోనే ఐక్యంగా డ్రక్స్ మాఫియాను అరికడదాం..
- త్రీ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ కొండల్ రావు పిలుపు..
- చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా యువతను సైకిల్ యాత్రతో చైతన్యం చేసిన డి.వై.ఎఫ్.ఐ కి అభినందనలు..
- రైతు సంఘం రాష్ట్ర నాయకుడు నున్న.నాగేశ్వరరావు
- చెడు వ్యసనాలు వద్దు పోరాటాలే ముద్దు నినాదంతో డి.వై.ఎఫ్.ఐ భవిష్యత్ పోరాటాలు.
- డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దిన్
- బోస్ బొమ్మ సెంటర్ లో డి.వై.ఎఫ్.ఐ జిల్లా వ్యాప్తంగా 12 రోజులు చేసిన "యువ చైతన్య సైకిల్ యాత్ర" ముగింపు సభ.
- జిల్లా వ్యాప్తంగా డి.వై.ఎఫ్.ఐ యువ చైతన్య సైకిల్ యాత్రకి విశేష స్పందన,వందలాదిగా హాజరైన యువత,ప్రజలు.







ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 (అక్షరంన్యూస్)

విద్య,ఉద్యోగాలపై ప్రశ్నించకుండా యువతను పాలకులు మత్తుకు బానిసలు చేస్తున్నరనీ,మాదకద్రవ్యాల, బెట్టింగ్ యాప్స్ నిర్మూలనకై డి.వై.ఎఫ్.ఐ సమరంలో యువత కదలిరావాలని డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ పిలుపు.సమాజ మార్పుకు ఆటంకంగా ఉన్న చెడు వ్యసనాలపై ప్రజలు పోరాడాలి.ప్రముఖ వైద్యులు యలమంచిలి.రవీంద్రనాథ్ పిలుపు.సమాజ భాగస్వామ్యంతోనే ఐక్యంగా డ్రక్స్ మాఫియాను అరికట్టాలని త్రీ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ కొండల్ రావు పిలుపునిచ్చారు.చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా యువతను సైకిల్ యాత్రతో చైతన్యం చేసిన డి.వై.ఎఫ్.ఐ కి రైతు సంఘం రాష్ట్ర నాయకుడు నున్న.నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.చెడు వ్యసనాలు వద్దు పోరాటాలే ముద్దు నినాదంతో డి.వై.ఎఫ్.ఐ భవిష్యత్ పోరాటాలు చేస్తానని డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దిన్ తెలిపారు.

డి.వై.ఎఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెడు వ్యసనాలు వద్దు- పోరాటాలే ముద్దు నినాదంతో జిల్లా వ్యాప్తంగా 12 రోజులపాటు చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర ముగింపు సభను డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం.వీరబాబు అధ్యక్షతన స్థానిక త్రీ టౌన్ బోస్ బొమ్మ సెంటర్ లో నిర్వహించడం జరిగింది.ఈ సభలో ముఖ్య వక్తలుగా వారు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో చెడు రుగ్మతులుగా మారిన మాదక ద్రవ్యాలు (డ్రక్స్),మద్యపానం, ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ నిర్మూలనకై అందరూ కలిసి ఐక్యంగా పోరాడాలని,అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు,నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు పిలుపునిచ్చారు. నేటి పాలకులు విద్యార్థులను,యువతను వారి హక్కుల గురించి, సమస్యల గురించి ప్రశ్నించకుండా వారిని చెడు వ్యసనాలను పెంచి పోషిస్తూ వాటికి బానిసలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు నేటి యువత,నిరుద్యోగులు ఈ చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వ్యతిరేకంగా ఉద్యోగాల నోటిఫికేషన్లు, నిరుద్యోగ భృతి, ఉచిత విద్య, వైద్యం కోసం పోరాడాలని, జిల్లా వ్యాప్తంగా చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా యువతను చైతన్యం చేస్తూ డి.వై.ఎఫ్.ఐ చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర చేయడం అభినందనీయం అన్ని,భవిష్యత్ లో ఈ చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా డి.వై.ఎఫ్.ఐ పోరాడుతుందని వారు తెలిపారు.ఈ సభలో డి.వై.ఎఫ్.ఐ మాజీ రాష్ట్ర,జిల్లా నాయకులు బొంతు.రాంబాబు, వై.విక్రమ్, యర్రా. శ్రీనివాసరావు ,యం. ఏ జబ్బర్,యాత్రలో పాల్గొన్న డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల. ప్రభాకర్,రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్,యాత్ర మేనేజర్ సత్తెనపల్లి.నరేష్, జిల్లా నాయకులు గుమ్మ. ముత్తరావు, బొడ్డు. మధు, కూరపాటి .శ్రీను,విజయ్, నాగరాజు,యర్రా.సాయి, కార్తీక్, గోపినాథ్,ధీరజ్,రాకేష్,సైదులు,శ్రీను,ప్రజా సంఘాల నాయకులు వజనేపల్లి శ్రీను, బండారు. యాకయ్య ,భుక్య .శ్రీను, నాగుల్మీరా,బి.సుదర్శన్,నగసులోచన,బేగం,అజిత తదితరులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ ఏసిపిని కలిసిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్




ఓదెల / పెద్దపల్లి జూన్ 10 (అక్షరం న్యూస్)

రామగుండం ఏ సి పి.సి హెచ్ శ్రీనివాస్ ను ఓదెల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఆకుల మహేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రామ గుండం ఏ సి పి గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసును మంగళవారం సాయం త్రం రామగుండం ఏసిపి కార్యాలయంలో ఓదెల మాజీ సర్పంచ్ మహేందర్ పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు.

## టీపీసీసి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కట్ల రంగారావు కి ఘన సన్మానం చేసిన మార్నింగ్ వాకర్స్ ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10/ వైరా (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్ల రంగారావు ని ఈ సందర్భంగా ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసిన మార్నింగ్ వాకర్స్ .. ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. వారిలో జాలాది రామకృష్ణ నంబూరు వెంకటేశ్వరరావు చావా కాంతారావు కొంగర కృష్ణారావు బాల్న రాము అనంత ఆచారి లగడపాటి ప్రసాద్ రామకోటి చారి తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

## మరోమారు రాజాసింగ్ హాట్ కామెంట్స్

**జూబలీ హిల్స్ ఉప ఎన్నికపై అప్పుడే రాజకీయాలు**

**సొంత కులం వారికే టిక్కెట్ వచ్చేలా యత్నాలు**




హైదరాబాద్ , జూన్ 10 అక్షరంన్యూస్)

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం కుల సమీకరణ ఆధారంగా బీజేపీ అభ్యర్థిని నిర్ణయించ బోతుందంటూ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా ఆయన వ్యాఖ్యానించారు. దీంతో జూబ్లీహిల్స్ టికెట్ రెడ్డి సామాజిక వర్గానికేనంటూ పార్టీలో ఓ చర్చ ప్రారంభమైంది. మంగళవారం హైదరాబాద్లో ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక ఆరు నెలల తర్వాత ఉంటుందని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ముస్లిం ఓట్ బ్యాంకును బీఆర్ఎస్కి ఎంఐఎంలు విక్రయించారని ఆయన విమర్శించారు. అయితే రానున్న ఉప ఎన్నికల్లో ముస్లిం ఓటు బ్యాంకును ఎంఐఎం నేతలు.. బీఆర్ఎస్ పార్టీకి అమ్ముతారా? లేక కాంగ్రెస్ పార్టీకి విక్రయిస్తారా? అనేది చూడాలన్నారు.

ఇక బీజేపీ విషయానికి వస్తే.. గతంలో కుల రాజకీయం జరిగిందన్నారు. మరి ప్రస్తుతం కూడా కుల రాజకీయం జరుగుతుందా? లేక పార్టీలోని సీనియర్లకు అవకాశం ఇస్తారా? అనేది చూడాల్సి ఉందని ఎమ్మెల్యే రాజా సింగ్ అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో సోమవారం మరణించారు. ఈ నేపథ్యంలో మరికొన్ని నెలల్లో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. మరోవైపు ఇటీవల హైదరాబాద్లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రముఖులు సైతం ఇదే కార్యక్రమానికి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకరిస్తే.. తెలంగాణ అభివృద్ధి దూసుకుపోతుందన్నారు. ఈ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆ క్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. కిషన్ రెడ్డికి, ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య అంతర్గతంగా కోల్డ్ వార్ నడుస్తుందంటూ పార్టీలో చర్చ నడుస్తోందనే ఓ ప్రచారం సాగుతోంది.

# తిరమలలో బాలయ్య అభిమానుల సందడి


### 650 కొబ్బరికాయలు కొట్టిన అభిమానులు

నేడు నటసింహం, పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ 65వ జన్మదినం సందర్భంగా అభిమానులు తిరుమలలో బాలయ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. బాలయ్య బర్త్ డే కావడంతో అభిమానులు పండుగలా జరుపుకున్నారు. ఇందులో భాగంగా తిరుమలలోని అఖిలాండం వద్ద బాలయ్య పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బి. శ్రీధర్ వర్మ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా 650 కొబ్బరికాయలు పగలగొట్టి, 6.5 కిలోల కర్పూరంతో భారీ హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీధర్ వర్మ మాట్లాడుతూ.. 'బాలయ్య సినిమాలతో పాటు, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ప్రజలకు అద్భుత వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని తిరుమల వెంకన్నను ప్రార్థిస్తున్నాము' అని తెలిపారు. ఈ వేడుకల్లో రుపేష్ వర్మ, సుబ్బు ఇతర ప్రముఖులు పాల్గొని సందడి చేశారు. బాలయ్య జన్మదినం సందర్భంగా భక్తి, ఉత్సాహం, జోష్‌తో నిండిన ఈ ఈవెంట్ తిరుమలలో హైలైట్‌గా నిలిచింది. బాలకృష్ణ అభిమానులకు ఈ వేడుకలు పండగలా మారాయి.

# మాల్దీవుల బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినా



పర్యాటకులకి మాల్దీవ్స్ ఎంతటి ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నీలి రంగు సముద్రం చూస్తుంటేనే మనసు పులకరించిపోతుంది. అయితే మాల్దీవ్స్ జీవితంలో ఒక్కసారైన చూడాలని చాలా మందికి కల ఉంటుంది. ఇప్పుడు మాల్దీవులకి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినా కైఫ్ ఎంపికయింది. మాల్దీవులను ప్రముఖ పర్యాటక గమ్యంగా పరిచయం చేయడంలో భాగంగా కత్రినాని అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్టు మాల్దీవుల టూరిజం ప్రమోషన్ సంస్థ అయిన మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ తాజాగా ప్రకటించింది. కత్రినా కైఫ్ రాయబారిగా ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ.. మాల్దీవులు అనేవి సహజసిద్ధమైన అందం, ఎంతో ప్రశాంతంగా ఉండే ప్రదేశం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులని పెంచేందుకు, వారికి అత్యుత్తమ అనుభవాలను అందించేందుకు నా వంతు కృషి చేస్తానని కత్రినా స్పష్టం చేశారు. మరోవైపు, మాల్దీవ్స్ రాజకీయంగా కూడా భారత్ సంబంధాలు మెరుగుపరచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు- తెలుస్తుంది. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముఇజ్జు ఇచ్చిన ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన , భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై నెలలో మాల్దీవులకు వెళ్లే అవకాశముందంటూ నెట్టింట ప్రచారం జరుగుతుంది. ఇదే నిజమైతే ముఇజ్జు అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ మొదటి పర్యటన అవుతుంది. కత్రినా –కై–ఫ్ గ్లోబల్ అంబాసడర్‌గా, మరోవైపు ప్రధాని మోదీ పర్యటన ..ఈ రెండు సంఘటనలూ మాల్దీవులను ఒక ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా బలోపేతం చేయడం ఖాయం అని నెటిజన్స్ అంటున్నారు.



# బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్..

### 18 మంది సభ్యులతో భారత జట్టు

టీం ఇండియా ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. అక్కడ బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత, భారత జట్టు వైట్ బాల్ క్రికెట్‌లోకి తిరిగి వస్తుంది. ఆగస్టులో, నీలిరంగు జెర్సీలో ఉన్న జట్టు బంగ్లాదేశ్‌తో పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్ కోసం పొరుగు దేశంలో పర్యటిస్తుంది. ఈ సమయంలో, భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య 3 వన్డేలతోపాటు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడడనుంది. టీ20 సిరీస్‌లో ఎవరికి అవకాశం లభిస్తుందో అందరూ గమనిస్తూ ఉన్నారు.అందువల్ల బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ ముఖ్యమైనది. ఆ తర్వాత, భారత జట్టు ఆసియా కప్ ఆడాల్సి ఉంది. ఇది సెప్టెంబర్‌లో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో, ఆసియా కప్‌నకు సన్నాహాలను పరిగణనలోకి తీసుకుంటే, జస్ప్రీత్ బుమ్రా కూడా బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో చోటు దక్కించుకోవచ్చు. బుమ్రాకు తరచుగా అగ్రశ్రేణి జట్లతో జరిగే మ్యాచ్‌లకు విశ్రాంతి ఇస్తారని తెలిసింది. కానీ, ఆసియా ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుంటే, అతనిని ఖచ్చితంగా పరిశీలిస్తారు. అయితే, ఆసియా కప్ నిర్వహణ ఇంకా సందిగ్ధంలో ఉంది. కానీ, టోర్నమెంట్ జరిగితే బుమ్రా ఆడగలడు. జస్ప్రీత్ బుమ్రాతో పాటు, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ కూడా స్థానం దక్కించుకుంటారు. ఎందుకంటే వారిద్దరూ




సీనియర్ ఆటగాళ్ళు. వీరితో పాటు, తిలక్ వర్మ కూడా చోటు దక్కించుకుంటాడు . దీంతో పాటు, యువ ఫాస్ట్ బౌలర్ అశ్విని కుమార్‌కు అవకాశం లభిస్తుంది. తరచుగా ఐపీఎల్‌లో బాగా రాణిస్తున్న ఆటగాళ్లకు మాత్రమే అవకాశం లభిస్తుందనే విషయం తెలిసిందే. ఈ కారణంగా, అశ్విని కూడా చోటు సంపాదించుకోవచ్చు. అతనితో పాటు, కరణ్ శర్మ కూడా అవకాశం పొందవచ్చు. ఐపీఎల్‌లో ఆడే ముంబై ఇండియన్స్ జట్టులో మొత్తం ఆరుగురు ఆటగాళ్ళు వీరే. మిగిలిన ఆటగాళ్ల గురించి చెప్పాలంటే, బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ లో కేఎల్ రాహుల్ కూడా తిరిగి జట్టులోకి రావచ్చు. 2025ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను తిరిగి వస్తాడని మీడియా నివేదికలు పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో అతను బ్యాటింగ్‌తో మంచి ఫామ్‌ను ప్రదర్శించాడు. అతను చివరిసారిగా 2022లో ఆడటం కనిపించింది.

### టీం ఇండియా ప్రాబబుల్ స్క్వాడ్..

అభిషేక్ శర్మ, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సంజూ శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, అవేష్ ఖాన్, రవి, సింఘ్‌దీప్, అశ్వినీ కుమార్, అశ్వినీ కుమార్.

# నలుగురు ఆటగాళ్లను వదిలేసిన లక్నో



ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తీవ్రంగా నిరాశపరిచింది. పేలవ ఆటతీరుతో ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది. 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు మాత్రమే నమోదు చేసి ఏడో స్థానంతో సరిపెట్టుకుంది. రూ. 27 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చిన రిషభ్ పంత్ దారుణంగా విఫలమయ్యాడు. అతనితో పాటు ఇతర ఆటగాళ్ల వైఫల్యం లక్నో విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ క్రమంలోనే జట్టు బలహీనతలపు అధిగమించడంపై లక్నో సూపర్ జెయింట్స్ ఫోకస్ పెట్టింది. ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు జట్టుకు భారంగా మారిన ఓ ఐదుగురు ఆటగాళ్లను వదిలేసే అవకాశం ఉంది.లక్నో సూపర్ జెయింట్స్ తమ కెప్టెన్ రిషభ్ పంత్‌నే వేలంలోకి వదిలేసే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రిషభ్ పంత్‌ను రూ. 27 కోట్ల ఆల్‌టైమ్ రికార్డ్ ధరకు కొనుగోలు చేసిన లక్నో సూపర్ జెయింట్స్.. అతనికి సారథ్య బాధ్యతలు కూడా అప్పగించింది. కానీ అతను మాత్రం 14 మ్యాచ్‌ల్లో 24.45 సగటు 133.17 స్ట్రైక్‌రేట్‌తో 269 పరుగులు చేసింది. ఇందులో ఓ సెంచరీతో పాటు హాఫ్ సెంచరీ ఉంది. తమ ఆఖరి మ్యాచ్‌లో పంత్ శతకంతో చెలరేగాడు. కానీ ఈ మ్యాచ్‌లోనూ ఆ జట్టుకు ఓటమి తప్పలేదు.

మరోవైపు కెప్టెన్‌గా కూడా రిషభ్ పంత్ విఫలమయ్యాడు. భారీ ధర నేపథ్యంలో అతన్ని వేలంలోకి వదిలేసి తక్కువ ధరకు మళ్లీ తీసుకునే ప్రయత్నం కూడా చేయవచ్చు. ప్రతిభావంతమైన పేసర్ అని, అత్యంత వేగంతో బౌలింగ్ చేయగలిగే సామర్థ్యం ఉందని మాయంక్ యాదవ్‌కు లక్నో సూపర్ జెయింట్స్ గత మూడు సీజన్లుగా అండగా నిలుస్తోంది. అతను మాత్రం జట్టుకు భారంగానే మారాడు. తరుచూ గాయాల బారిన పడుతూ జట్టుకు దూరమవుతున్నాడు. ఎక్స్‌ట్రా పేస్‌ను రాబట్టే విషయంలో ఎక్స్‌ట్రా ఎఫర్ట్ పెడుతూ గాయాల బారిన పడుతున్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 11 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకోగా.. అతను రెండు మ్యాచ్‌లు ఆడి రెండు వికెట్లు మాత్రమే తీసి గాయంతో జట్టుకు దూరమయ్యాడు. తరుచూ గాయాల బారిన పడుతున్న మయాంక్ యాదవ్‌కు వచ్చే సీజన్ ముంగిట లక్నో గుడ్‌బై చెప్పే అవకాశం ఉంది.ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ.7.50 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన డేవిడ్ మిల్లర్ సైతం తీవ్రంగా నిరాశపరిచాడు. 11 మ్యాచ్‌లు ఆడిన అతను 30.60 సగటుతో 153 పరుగులే చేశాడు.అతని అత్యధిక స్కోర్ 27 పరుగులు మాత్రమే. విధ్వంసకర ఫినిషర్‌గా గుర్తింపు పొందిన మిల్లర్.. ఈ సీజన్‌లో తన బాధ్యతను నిర్వర్తించలేకపోయాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో ఆటగాడిని లక్నో తీసుకోవచ్చు.మాయంక్ యాదవ్ తరహాలోనే తరుచూ గాయల బారిన పడి జట్టుకు దూరమవుతున్న మోహ్‌సిన్ ఖాన్‌ను కూడా లక్నో వదిలేసే అవకాశం ఉంది. రూ. 4 కోట్లకు మోహ్‌సిన్ ఖాన్‌ను తీసుకోగా.. అతను సీజన్ ఆరంభానికి ముందే గాయంతో జట్టుకు దూరమయ్యాడు. దాంతో అతని స్థానంలో శార్దూల్ ఠాకూర్‌ను జట్టులోకి తీసుకున్నారు. గాయాల బెడద నేపథ్యంలో మోహ్‌సిన్ ఖాన్‌కు కూడా లక్నో ఉద్వాసన పలికే ఛాన్స్ ఉంది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నికోలస్ పూరన్

వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్?కు వీడ్కోలు పలికాడు. కేవలం 29 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ షాక్?కు గురిచేశాడు. ఇది ఎంతో కఠినమైన నిర్ణయమని తన ఇన్‌స్టా ఖాతాలో పేర్కొన్నాడు. తనపై ఎంతో ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపాడు.విండీస్? టీమ్?లో నికోలస్ పూరన్?ను ముద్దుగా నిక్కీ పీ అని పిలుస్తుంటారు. విండీస్ తరఫున నికోలస్ పూరన్? 61- వన్డేలు, 106- టీ20లు ఆడాడు. అంతేకాదు టీ20లో విండీస్? జట్టుకు కెప్టెన్?గానూ వ్యవహరించాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో లఖ్‌నవూ తరఫున ఆడి భారీ ఇన్నింగ్స్‌లతో క్రికెట్ అభిమానులను ఆకట్టుకున్నాడు. మొత్తంగా చూసుకుంటే, నికోలస్ పూరన్ వన్డేల్లో 1,983 పరుగులు, టీ20ల్లో 2,275 పరుగులు చేశాడు.క్రికెట్ వెస్టిండీస్? నికోలస్ పూరన్?ను 'గేమ్-ఛేంజర్?' అని ప్రశంసించింది. క్రికెట్?కు, వెస్టిండీస్? జట్టుకు కోసం చేసిన అత్యుత్తమ కృషికి కృతజ్ఞతలు తెలిపింది. 'డియర్ ఫ్యాన్స్.. చాలా ఆలోచనలు, పరిశీలనల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నాను. ఈ ఆట నాకెంతో ఇచ్చింది. ఇంకా ఇస్తూనే ఉంటుంది. ఈ ప్రయాణంలో ఎంతో ఆనందం, ఎన్నో మరుపురాని జ్ఞాపకాలు ఉన్నాయి. వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహించడాన్ని గర్వంగా భావిస్తున్నా. మెరూన్ జెర్సీని ధరించడం, మైదానంలో నిలబడి జాతీయ గీతం ఆలపించడం.. జట్టు కోసం సాయశక్తులా కృషి చేయడం.. ఇవన్నీ నాకు ఎంత ముఖ్యమో మాటల్లో చెప్పలేను. వెస్టిండీస్ జట్టుకు సారథ్యం వహించడం ఎప్పటికీ మరిచిపోలేను. అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తాను. నాపై ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు. కష్ట సమయాల్లో అండగా నిలిచారు. నా సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు.నా కుటుంబం, స్నేహితులు, నా సతీమణితో పాటు నా ఈ ప్రయాణంలో నాతో నడిచిన మీకు ధన్యవాదాలు. మీ మద్దతు, నమ్మకం నన్ను నిలబెట్టాయి. నా కెరీర్‌లో అంతర్జాతీయ అధ్యాయం ముగిసినప్పటికీ.. వెస్టిండీస్ క్రికెట్‌పై నాకున్న ప్రేమ ఎప్పటికీ చెక్కు చెదరదు. వెస్టిండీస్ జట్టు మరింత బలంగా మారడంతో పాటు అద్భుతమై విజయాలు అందుకోవాలని కోరుకుంటా.'అని నికోలస్ పూరన్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. నికోలస్ పూరన్ ఫ్రాంచైజీ క్రికెట్‌లో మాత్రమే ఆడనున్నాడు.2016లో పాకిస్థాన్‌తో దుబాయ్ వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన నికోలస్ పూరన్ 106 మ్యాచ్‌లు ఆడి




2275 పరుగులు చేశాడు. ఇందులో 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2019లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ వన్డేల్లోకి అడుగుపెట్టిన నికోలస్ పూరన్.. 61 మ్యాచ్‌ల్లో 1983 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలతో పాటు 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టెస్ట్ క్రికెట్ ఆడకుండానే నికోలస్ పూరన్ 9 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్ ముగిసింది.2019 వన్డే ప్రపంచ కప్‌లో నికోలస్ పూరన్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. 9 మ్యాచ్‌ల్లో 367 పరుగులు చేసి విండీస్ తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో శ్రీలంకపై తొలి సెంచరీ సాధించిన పూరన్.. నెదర్లాండ్స్, నేపాల్‌పై మరో రెండు శతకాలు నమోదు చేశాడు. ఈ టోర్నీలో పూరన్ కనబర్చిన అత్యుత్తమ ప్రదర్శనకు ఐసీసీ రైజింగ్ స్టార్ అని పేర్కొంటూ అభినందించింది.టీ20ల్లో వెస్టిండీస్ తరపున అత్యధిక పరుగులు (2275) సాధించిన ఆటగాడి పూరన్ నిలిచాడు.ఈ క్రమంలో అతను క్రిస్ గేల్ రికార్డును అధిగమించాడు. భారీ సిక్స్‌లు బాదడం.. తన విధ్వంసకర బ్యాటింగ్‌తో క్షణాల్లో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయడం పూరన్ నైజం. 2024 టీ20 ప్రపంచ కప్ 2024లో పూరన్ 113 మీటర్ల భారీ సిక్సర్ కొట్టాడు.నిక్కీపీ అని ముద్దుగా పిలుచుకునే పూరన్.. టీ20ల్లో వెస్టిండీస్‌కు సారథ్యం కూడా వహించాడు. జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుండగా.. పూరన్ రిటైర్మెంట్ ప్రకటించడం అభిమానులను షాక్‌కు గురి చేసింది.

### పూరన్ రిటైర్మెంట్‌కు కారణాలు ఏంటి?

అంతర్జాతీయ క్రికెట్‌లో నిలకడగా రాణించ లేకపోవడం, బిజీ షెడ్యూల్, ఇతర కమిట్‌మెంట్ల కారణంగా నికోలస్ పూరన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల చాలా మంది ఆటగాళ్లు జాతీయ జట్టు తరపున ఆడటం కంటే ఫ్రాంచైజీ క్రికెట్ వైపు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. పూరన్ కూడా ఇదే బాటలో నడిచినట్లు అర్థమవుతోంది. ఇతర వ్యక్తిగత కారణాలు కూడా అతని రిటైర్మెంట్ నిర్ణయంపై ప్రభావం చూపి ఉండవచ్చనే అభిప్రాయం కలుగుతోంది. ముఖ్యంగా ఫ్రాంచైజీ క్రికెట్‌తో తీరికలేని క్రికెట్ ఆడుతుండటంతో ఫ్యామిలీకి సమయం కేటాయించలేకపోతున్నాననే బాధ పూరన్‌ను వెంటాడినట్లు తెలుస్తోంది. మరింత ఫిట్‌గా ఉండటంతో పాటు సుదీర్ఘ కాలం ఫ్రాంచైజీ క్రికెట్ ఆడాలనే లక్ష్యంతో పూరన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అర్థమవుతుంది. ఏది ఏమైనా నికోలస్ పూరన్ ఆకస్మిక నిర్ణయం వెస్టిండీస్ క్రికెట్‌కు పెద్ద ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు.

## విజయ్ దేవరకొండ కింగ్‌డమ్‌కు విఎఫ్ఎక్స్ ఎఫెక్ట్

**జులైకి వాయిదా పడడం ఖాయమంటూ వార్తలు**




ఇవాళ భారీ తెలుగు సినిమాలన్నీ విఎఫ్ఎక్స్ మీదనే ఎక్కువగా ఆధారపడి వుంటుతున్నాయి. ఆ వర్క్ కాస్తంత ఆలస్యమైనా... పోస్ట్ ప్రొడక్షన్ లో ఊహకందని జాప్యం ఏర్పడుతోంది. దాంతో సినిమాలను ముందు ప్రకటించిన తేదీకి విడుదల చేయలేని నిస్సహాయ స్థితిలోకి నిర్మాతలు జారిపోతున్నారు. పవన్ కళ్యాణ్ సినిమా కూడా ఈ కారణంగానే వాయిదా పడింది. తాజాగా విజయ్ దేవరకొండ కింగ్ డమ్ మూవీ మళ్లీ వాయిదా పడేలా ఉంది. ఇప్పటికే మే 30న రిలీజ్ చేస్తామని గతంలోనే ప్రకటించినా.. చివరకు జులై 4కు వాయిదా వేశారు. ఇప్పుడు మళ్లీ వాయిదా వేస్తారని తెలుస్తోంది. కింగ్ డమ్ కంటే ముందే నితిన్ నటించిన తమ్ముడు మూవీ జులై 4న రిలీజ్ డేట్ ప్రకటించింది. తమ్ముడు మూవీ ఉన్నా సరే రిలీజ్ కు ముందు డేర్ చేసింది. కానీ ఇప్పుడు వెనకడుగు వేస్తున్నట్టు తెలుస్తోంది. పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు జూన్ 12 నుంచి తప్పుకుంది. చూస్తుంటే వీరమల్లు జులై మొదటి వారంలోనే రిలీజ్ కు రెడీ అవుతున్నట్టు సమాచారం. వీరమల్లు జులై మొదటి వారంలోనే వస్తే తమ కింగ్ డమ్ మూవీని వాయిదా వేసుకుంటామని ఇప్పటికే నాగవంశీ క్లారిటీ ఇచ్చాడు. నిన్న అమేజాన్ తో ముంబైలో వీరమల్లు టీమ్ చర్చలు జరిపింది. ఆల్రెడీ అమేజాన్ వాళ్లు అడ్వాన్స్ ఇవ్వడంతో.. ఇప్పుడు త్వరగా రిలీజ్ చేయాలని ఒత్తిడి పెడుతున్నారంట. వీటన్నింటి నేపథ్యంలో వీరమల్లు జులైకే షిఫ్ట్ అయినట్టు- తెలుస్తోంది. ఒకటి, రెండు రోజుల్లో ప్రకటన కూడా రాబోతోంది. ఎటు చూసుకున్నా కింగ్ డమ్ వాయిదా తప్పేలా లేదు. ఎందుకంటే పోటీ- నడుమ కింగ్ డమ్ ను రిలీజ్ చేయడానికి మేకర్స్ రెడీగా లేరు. సోలోగా వచ్చి ఎక్కువ వసూళ్లు రాబట్టాలని చూస్తున్నారంట. అందుకే మరోసారి వాయిదా వేసినా ఆశ్చర్యపోనవసరం లేదు. జులై 25కు వాయిదా వేసే అవకాశం ఉంది.

## ది ఢిల్లీ ఫైల్స్' టైటిల్ బెంగాల్ ఫైల్స్‌గా మార్పు



'ది కశ్మీర్ ఫైల్స్', 'ది తాష్కెంట్ ఫైల్స్' వంటి సంచలన చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన తదుపరి చిత్రం 'ది ఢిల్లీ ఫైల్స్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను 'ది కశ్మీర్ ఫైల్స్' నిర్మించిన టాలీవుడ్ బ్యానర్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ చిత్ర టైటిల్‌పై సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఈ సినిమా -టైటిల్‌ను 'ది ఢిల్లీ ఫైల్స్ నుంచి 'ది బెంగాల్ ఫైల్స్: రైట్ టు- లైఫ్ అని మార్చినట్లుగా ప్రకటించాడు. దీంతో ఈ చిత్రం ది బెంగాల్ ఫైల్స్ అంటూ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా టీజర్‌ను జూన్ 12న విడుదల చేయనున్నా రు. అభిషేక్ అగర్వాల్, పల్లవి జోషి సహనిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, గోవింద్ నామ్‌దేవ్ వంటి ప్రముఖ నటు-లు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం అగ్నిహోత్రి 'ఫైల్సు ట్రయాలజీలో మూడవ భాగం, దీనిలో 'ది తాష్కెంట్ ఫైల్స్' (2019) మరియు 'ది కశ్మీర్ ఫైల్స్' (2022) కూడా ఉన్నాయి.

# చిన్నారుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు



బసవతారకం ఆస్పత్రిలో కేక్ కట్ చేసిన బాలకృష్ణ



ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బంది, చిన్నారుల సమక్షంలో బాలకృష్ణ కేక్ కట్ చేశారు. చిన్నారులకు ఈ సందర్భంగా ఆయన బహుమతులను అందజేశారు. ఎన్టీఆర్ దంపతుల విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసు కేవలం ఒక నంబర్ మాత్రమేన్నారు. బాలకృష్ణ అంటే ఏంటో ఇక నుంచి చూపిస్తానని అన్నారు. నా దృష్టిలో నంబర్ పెద్ద విషయం కాదు. నా వయసు అందరికీ తెలిసిందే. తల్లిదండ్రుల దీవెనలతో 64 ఏళ్లు పూర్తి చేసుకున్నా. మా నాన్న కోరిక మేరకు ఒకసారి మెడిసిన్ ఎంట్రెన్స్ రాశాను. మెడిసిన్ చదవలేదు కానీ.. సినిమాల్లో డాక్టర్ పాత్రలు చేశాను. 15 ఏళ్ల క్రితం బసవతారకం ఆసుపత్రికి ఛైర్మన్ అయ్యాను. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్యం అందించేలా కృషి చేస్తున్నాం. బాలకృష్ణ అంటే ఏంటో ఇక నుంచి చూపిస్తాను. నాకు చాలా పొగరని అందరూ అనుకుంటారు.. అవును నన్ను చూసుకొనే నాకు పొగరు. బిరుదులకు నేను అలంకారమేమో గానీ.. బిరుదులు నాకు అలంకారం కాదు. బిరుదులు వస్తుంటాయి.. కానీ మన పని మనం చేసుకుంటూ పోవాలని బాలకృష్ణ అన్నారు.

ఇకపోతే బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు విషెస్ తెలిపారు. అభిమానుల కోసం పుట్టినరోజు కానుకగా ఆయన నటిస్తోన్న 'అఖండ 2' నుంచి పవర్‌ఫుల్ టీజర్‌ను చిత్రబృందం పంచుకుంది. ప్రస్తుతం అది భారీ వ్యూస్‌తో సోషల్ మీడియాలో - ట్రెండింగ్‌లో ఉంది.

# కుబేరకు దేవిశ్రీప్రసాద్ టెన్షన్

## పెండింగ్‌లో రీ రికార్డింగ్ పనులు

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేర అనే సినిమా ప్రేక్షలు ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ధనుష్ హీరోగా, నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో రష్మిక మరో కీలక పాత్రలో నటిస్తోంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ దాదాపు ఏడాదిన్నర క్రితం మొదలైంది. సినిమా అనౌన్స్‌మెంట్ అయితే మూడేళ్ల క్రితమే వచ్చింది. ఎట్టకేలకు ఈ సినిమా ఈ నెల 20వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అమెజాన్ ప్రైమ్‌తో ఉన్న అగ్రిమెంట్స్ కారణంగా ఆ విడుదల తేదీని మార్చలేని పరిస్థితి. అయితే సినిమా రిలీజ్‌కు ఇంకా పది రోజులుంది కానీ ఇంకా ఒక సాంగ్ పూర్తి కాలేదు, అలాగే సినిమా రీ-రికార్డింగ్ కూడా పూర్తి కాలేదు. ఈ విషయాన్ని స్వయంగా నిర్మాత ఏషియన్ సునీల్ తాజా ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇక మరో మూడు రోజుల్లో సినిమాకు సంబంధించిన ట్రైలలర్ కట్ రిలీజ్ కావాల్సి ఉంది. ఆ తర్వాత మరో రెండు రోజులకు మరో సాంగ్ రిలీజ్ కావాల్సి ఉంది. దేవిశ్రీ ప్రసాద్ కారణంగా ఎప్పుడూ సినిమాకు లాస్ట్ మినిట్ టెన్షన్ ఏర్పడినట్లుగా సినీ వర్గాల వారు చెబుతున్నారు. శేఖర్ కమ్ముల తన టీంతో కలిసి సినిమాకు సంబంధించిన పెండింగ్ వర్క్స్ పూర్తి చేయడానికి శాయశక్తులా కృషి చేస్తున్నాడు. సినిమాకు ఇప్పుడిప్పుడే కాస్త బజ్ పెరుగుతోంది. అయితే దేవిశ్రీ ప్రసాద్ తన అవుట్‌పుట్ ఇచ్చేవరకు సినిమా విషయంలో టెన్షన్ తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే ఈ మధ్యకాలంలో సంగీత దర్శకులు రీ-రికార్డింగ్ లేట్ చేయడంతో కొన్నిసార్లు సినిమాలు వాయిదాలు వేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడు తున్నాయి. ఈ నేపథ్యంలో దేవిశ్రీ ప్రసాద్ ఏం చేస్తాడో చూడాలి.




# ఆర్సీబీకి కర్ణాటక హైకోర్టులో దక్కని ఊరట



బెంగళూరు చిన్నస్వామి తొక్కిసలాట కేసులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కి కర్ణాటక హైకోర్టులో ఊరట దక్కలేదు. ఈ కేసులో అరెస్ట్ అయిన ఆర్సీబీ మేనేజర్‌కు బెయిల్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన తీర్పును బుధవారం (జూన్ 11వ తేదీకి) రిజర్వ్ చేసింది. చిన్నస్వామి తొక్కిసలాట ఘటనపై తదుపరి విచారణ జూన్ 12న జరగనుంది. కర్ణాటక హైకోర్టు మంగళవారం నాడు (జూన్ 10న) మార్కెటింగ్ అండ్ రెవెన్యూ హెడ్ నిఖిల్ సోస్లేకు మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. జూన్ 11 వరకు రిజర్వ్ చేయాలని కోర్టు సూచించింది. జూన్ 6న పోలీసులు సోస్లేను అరెస్టు చేశారని తెలిసిందేఆర్సీబీ మార్కెటింగ్ అండ్ రెవెన్యూ హెడ్ నిఖిల్ సోస్లే తనను అరెస్ట్ చేయడంపై హైకోర్టును ఆశ్రయించారు. కానీ ఆర్సీబీ మేనేజర్ సోస్టేకు కోర్టులో ఊరట దక్కలేదు. ఇప్పుడు ఈ కేసులో తదుపరి విచారణ జూన్ 12న జరగనుంది. సోస్లే తన అరెస్టు చట్టవిరుద్ధమని మధ్యంతర బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజకీయ ఆదేశాల ద్వారా పోలీసులు ప్రభావితమై అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కర్ణాటక హైకోర్టు సోస్లేకు బెయిల్ నిరాకరించింది. %=జదీ% ఐపీఎల్ 2025 టైటిల్‌ను గెలిచింది. ఐపీఎల్ చరిత్రలో అది వారికి తొలి ఐపీఎల్ ట్రోఫీ. మరుసటి రోజు (జూన్ 4న) విన్నింగ్ సెలబ్రేషన్ చేయాలని ఆర్సీబీ నిర్ణయం తీసుకుంది. దాంతో ట్రోఫీని చూడటానికి, ఆర్సీబీ జట్టు విక్టరీ వేడుకలో భాగం కావాలనుకున్నారు. చిన్నస్వామి స్టేడియం వద్దకు ఫ్యాన్స్ పెద్ద ఎత్తున రావడంతో పోలీసులు వారిని అదుపు చేయడానికి లాఠీఛార్జ్ చేశారు. ఈ క్రమంలో స్టేడియం వ్ద తొక్కిసలాట జరగడంతో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలలో భాగంగా పలువురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసింది. తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు ఇస్తామని కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. అయితే నష్టపరిహారం పెంచారు. రాష్ట్ర ప్రభుత్వం మరణించిన వారికి రూ.25 లక్షలు నష్టపరిహారంగా అందజేస్తుంది. ఫ్రాంచైజీ %=జదీ% కూడా మరణించిన వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని ప్రకటించింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609